




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక   PEN POWER TELUGU DAILY   ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11   సంచిక :142   పేజీలు : 12   సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ)   ప్రచురణ : కాకినాడ   శనివారం 25 జనవరి 2025   వెల : 5/-రూ॥

VOLUME : 11   ISSUE :142   PAGES : 12   EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )   PUBLISHED : KAKINADA   SAT 25 JANUARY 2025   PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ

- దావోస్ నుంచి ఢిల్లీ చేరుకోనున్న చంద్రబాబు
- కేంద్రమంత్రులతో వరుస భేటీలు



పెన్ పవర్ డెస్క్:ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ అంశాలపై చర్చించారు. ఆర్థికసాయం అందించాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు. అమరావతికి హడ్కో రుణం, వరల్డ్ బ్యాంక్ సాయం వంటి అంశాలనూ కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తోనూ సమావేశం కానున్నారు. ఆ తర్వాత కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్, ప్రహ్లాద్ జోషితో సమావేశం అవుతారు. అనంతరం ఈరోజు సాయంత్రం చంద్రబాబు విజయవాడ బయల్దేరి రానున్నారు. కాగా, నాలుగు రోజుల పాటు వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు కోసం దావోస్ పర్యటించిన చంద్రబాబు.. గురువారం అర్ధరాత్రి ఢిల్లీ చేరుకున్న విషయం తెలిసిందే.

**ఉండవల్లి చేరుకున్న సీఎం చంద్రబాబు...**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి తిరిగి వచ్చారు. గత రాత్రి ఢిల్లీ వచ్చిన ఆయన ఇవాళ... కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ లను కలిశారు. సాయంత్రం ఢిల్లీ నుంచి బయల్దేరి ఉండవల్లి చేరుకున్నారు. ఆయనకు పార్టీ నేతలు ఘనస్వాగతం పలికారు.అనంతరం, అందుబాటులో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలతో చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో సమావేశం అయ్యారు. దావోస్ పర్యటన వివరాలను నేతలతో పంచుకున్నారు. తాము సమావేశమైన కంపెనీలు, ఆ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్న తీరును వివరించారు.

### ఉండవల్లి చేరుకున్న సీఎం చంద్రబాబు...

## అందుబాటులో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలతో భేటీ

- ముగిసిన చంద్రబాబు దావోస్ పర్యటన
- ఢిల్లీ మీదుగా ఉండవల్లి చేరుకున్న ముఖ్యమంత్రి
- దావోస్ పర్యటన వివరాలను నేతలతో పంచుకున్న వైనం



# బ్రాండ్ ఏపీ పునరుద్ధరణ లక్ష్యంగా సాగిన లోకేశ్ దావోస్ పర్యటన

- డబ్ల్యూఈఎఫ్ వేదికపై ఆంధ్రప్రదేశ్ అంతరంగాన్ని ఆవిష్కరించిన యువగళం
- 30మందికి పైగా గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి భేటీలు
- 8 రౌండ్ టేబుల్ సమావేశాలు, 9మంది అంతర్జాతీయ నిపుణులతో చర్చలు
- విజయవంతంగా పర్యటన ముగించుకొని రాష్ట్రానికి బయలుదేరిన యువనేత



పెన్ పవర్ డెస్క్:బ్రాండ్ ఏపీ పునరుద్ధరణే లక్ష్యంగా వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేదికపై యువనేత, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తమ గళాన్ని వినిపించారు. దావోస్ లో విజయవంతంగా తన పర్యటన పూర్తి చేసుకుని నేడు స్వదేశానికి బయలుదేరారు. దావోస్ వేదికగా నాలుగు రోజులపాటు జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో 30 మందికి పైగా గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేశ్ ముఖాముఖి భేటీ అయ్యారు. తొలిరోజున స్విట్జర్లాండ్ పారిశ్రామికవేత్తలు, తెలుగు దయాస్పోరా సమావేశాలకు హాజరై రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

వివరాలు 2లో..

# ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ ను ఏర్పాటు చేయనున్న రిలయన్స్

- గుజరాత్ లోని జామ్ నగర్ లో డేటా సెంటర్ ను ఏర్పాటు చేయనున్న రిలయన్స్
- మూడు గిగావాట్స్ సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటయ్యే అవకాశం
- దేశంలో ప్రతి ఒక్కరికీ ఏఐని అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమన్న ముఖేశ్



పెన్ పవర్ డెస్క్:టెక్నాలజీ రంగంలో భారత్ దూసుకుపోతోంది. ఇందు లో భాగంగా దేశీయ దిగ్గజ సంస్థలు తమ వంతుగా పలు రంగాల్లో భారీ పెట్టుబడులు పెడుతున్నాయి. మరోవైపు, ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ ను

వివరాలు 2లో..

# దిల్ రాజు ఇంట్లో కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్న ఐటీ అధికారులు




- నాలుగు రోజులుగా దిల్ రాజు నివాసంలో ఐటీ సోదాలు
- దిల్ రాజు కూతురు నివాసంలో కూడా డాక్యుమెంట్ల పరిశీలన
- లీగల్ ఫార్మాలిటీస్ పూర్తి చేస్తున్న ఐటీ అధికారులు

పెన్ పవర్ డెస్క్: సినీ పరిశ్రమకు సంబంధించి ప్రస్తుతం జరుగుతున్న అతి పెద్ద చర్చ ఏమిటంటే... ఫేక్ కలెక్షన్స్! మా సినిమాకు వందల కోట్లు వచ్చాయంటూ మేకర్స్ సోషల్ మీడియాలో ప్రకటిస్తున్నారు. ఈ కలెక్షన్స్ నిజమేనా అనేదానిపై స్పష్టత ఉండడంలేదు. ఈ క్రమంలో ఐటీ అధికారులు టాలీవుడ్ ప్రముఖులపై పడ్డారు. కలెక్షన్లు

వివరాలు 2లో..

# ఎన్టీఆర్ రాజకీయాల్లో పెనుమార్పులు తెచ్చారు



- ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు తెచ్చారన్న కేంద్రమంత్రి
- బీహార్‌లో కర్పూరీ ఠాకూర్ అద్భుతమైన పాలన అందించారన్న కిషన్ రెడ్డి
- అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ ఓడించిందన్న కిషన్ రెడ్డి

పెన్ పవర్ డెస్క్: స్వర్గీయ నందమూరి తారక రామారావు రాష్ట్రంలో రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకువచ్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకు వచ్చి, చివరి వ్యక్తికి

వివరాలు 2లో..

# 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంపై ఏపీ హైకోర్టులో పిల్




- ఈ సంక్రాంతి సీజన్ లో కలెక్షన్ల వర్షం కురిపించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రం
- ఈ చిత్రం బడ్జెట్, వసూళ్ల విషయంలో క్విడ్ ప్రో కో జరిగిందంటూ పిల్
- ఐటీ, ఈడీ, జీఎస్టీ విచారణ జరిపించాలంటూ ఏపీ హైకోర్టుకు విజ్ఞప్తి

వివరాలు 2లో..

# మంత్రి ఉత్తమ్ కు తప్పిన ప్రమాదం

- జాన్ పహాడ్ ఉర్సు ఉత్సవాలకు వెలుతుండగా యాక్సిడెంట్
- మంత్రి కాన్వాయ్ లో ఒకదానికొకటి ఢీ కొన్న వాహనాలు
- ఉత్తమ్ కు మంత్రి కోమటి రెడ్డి ఫోన్ కాల్



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. మంత్రి ప్రయాణిస్తున్న కాన్వాయ్ లో వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. దీంతో ఎనిమిది కార్ల ముందుబాగాలు దెబ్బతిన్నాయి. అయితే, ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసి మరో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కు ఫోన్ చేశారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ నుంచి జాన్ పహాడ్ ఉర్సు ఉత్సవాలకు బయలుదేరారు. ఈ క్రమంలో గరిడేపల్లి పోలీస్ స్టేషన్ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను చూసి మంత్రి.. కారు ఆపాలని సూచించడంతో డ్రైవర్ బ్రేక్ వేశాడు. మంత్రి కారు సడెన్ గా ఆగడంతో కాన్వాయ్ లో ఉన్న మిగతా కార్లు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. దీంతో కాన్వాయ్ లోని

వివరాలు 2లో..

# రాజమండ్రి విమానాశ్రయంలో తప్పిన పెను ప్రమాదం

- నూతన టెర్మినల్ భవనంలో కుప్పకూలిన కొంత భాగం
- ఆ సమయంలో కార్మికులు అక్కడ లేకపోవడంతో తప్పిన ప్రమాదం
- ఇటీవలే భవన నిర్మాణాలను పరిశీలించిన రామ్మోహన్ నాయుడు

వివరాలు 2లో..



# రఘురామ చిత్రహింసల కేసు: నిందితుడు తులసిబాబుకు మూడ్రోజుల పోలీస్ కస్టడీ

- గత ప్రభుత్వ హయాంలో రఘురామను చిత్రహింసలకు గురిచేసిన వైనం
- రఘురామ ఛాతీపై కూర్చుని హింసించినట్టు తులసిబాబుపై ఆరోపణలు
- ప్రస్తుతం గుంటూరు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న తులసిబాబు



పెన్ పవర్ డెస్క్:ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుపై గత ప్రభుత్వ హయాంలో చిత్రహింసలకు పాల్పడిన కేసులో నిందితుడు తులసిబాబుకు కోర్టు పోలీస్ కస్టడీ విధించింది. తులసిబాబును మూడు రోజుల కస్టడీకి అప్పగిస్తూ గుంటూరు కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో పోలీసులు ఈ నెల 27 నుంచి 29 వరకు తులసిబాబును కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించనున్నారు. రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో

వివరాలు 2లో..

### రాజకీయాలకు గుడ్ బై...

# విజయసాయిరెడ్డి సంచలన ప్రకటన



పెన్ పవర్ డెస్క్:వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి నేడు సంచ లన ప్రకటన చేశారు. రాజకీయాల నుంచి తప్పుకుం టున్నట్టు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. (జనవరి 25) రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని, అయితే ఏ పార్టీలో చేరడం లేదని స్పష్టం చేశారు. వేరే పదవులు, ప్రయోజనాలు, డబ్బు ఆశించి రాజీనామా చేయడంలేదని విజయసాయిరెడ్డి ఉద్ఘాటించారు. ఈ నిర్ణయం పూర్తిగా తన వ్యక్తిగతం అని, ఇందులో ఎలాంటి ఒత్తిళ్లు లేవని, తనను ఎవరూ ప్రభావితం చేయలేదని వివరించారు.

# ట్రంప్ ఆదేశాలతో 500 మందికి పైగా అరెస్ట్

- అక్రమ వలసదారులపై ట్రంప్ ఉక్కుపాదం
- వందల మందిని డిపోర్ట్ చేసిన అమెరికా పోలీసులు
- వీరంతా నేరాలు, మాదకద్రవ్యాల రవాణా కేసుల్లో నిందితులే!



పెన్ పవర్ డెస్క్:అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే 100కు పైగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకం చేసిన డొనాల్డ్ ట్రంప్ తన నాలుగేళ్ల పాలన ఎలా ఉండబోతోందో స్పష్టంగా వెల్లడించారు. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిపై ఉక్కుపాదం మోపుతామనేది ఆయన ఆర్డర్లలో ఒకటి. దానికి

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# కుంభమేళలో ఎందుకు స్నానం చేయాలి

ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి మన భారత దేశంలో కుంభమేళా జరుగుతుంది. ఉత్తరాఖండ్ హరిద్వార్‌లో గంగా మధ్యప్రదేశ్ ఉజ్జయినీలో సిప్రా మహారాష్ట్ర నాసిక్‌లో గోదావరి ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో గంగా, యమునల సంగమంలో కుంభమేళా జరుగుతుంది. ఈ నాలుగు ప్రదేశాల్లో లక్షల జనం అక్కడి నదుల్లో స్నానాలు చేస్తుంటారు. తమ పాపాలు కడిగివేయబడతాయనీ, తమకు స్వర్గద్వారాలు తెరుచుకుంటాయనీ, భవిష్యత్తులో తమకు, తమ కుటుంబానికీ అంతా మంచే జరుగుతుందనీ ఆశపడుతుంటారు. ఆశ పడడంలో తప్పు లేదు గాని మంచి జరుగుతుందన్న దానికి ఆధారాలు లేవు. కుంభమేళా శతాబ్దాలుగా కొనసాగుతున్నా ఆధారాలు మాత్రం ఇప్పటికీ కనిపించడం లేదు ఈ కుంభమేళాకు మూలాలు ఎక్కడ? అది ఎలా ప్రారంభమైంది? కాలక్రమంలో మార్పులు చేర్పులతో, వక్రీకరణలతో అంధ విశ్వాసాలకు ఎలా ఆలవాలమైందీ? తెలుసుకోవాలంటే సాధారణ శకం ఏడవ శతాబ్దంలోకి వెళ్లాలి. ఆ కాలంలో ఉత్తర భారత దేశాన్ని ఏక రాజ్యాధికారంలోకి తెచ్చిన చక్రవర్తి హర్షుడి గూర్చి తెలుసుకోవాలి. ఆయన "దాన వీరుడు"గా ఎలా గుర్తింపు తెచ్చుకున్నాడో.. తెలుసుకోవాలి! చక్రవర్తి హర్షుడి పేరు మనకు కొత్తేమీ కాదు. చరిత్ర పాఠాల్లో చదువుకున్నదే !సాధారణ శకం 590 647 మధ్య జీవించినవాడు. 606 నుండి 647 వరకు పరిపాలించినవాడు. ఒకవైపు యుద్ధాలు చేస్తూ సామ్రాజ్యాన్ని విస్తరించడంలోను, ప్రజలను శాంతియుతంగా పరిపాలించడంలోనూ ఆయన తనకు తానే సాటి అని అనిపించుకున్నవాడు. కుంభమేళా ఈ బౌద్ధ చక్రవర్తి హర్షుడు రూపొందించుకున్న సంప్రదాయం.హర్షుడికి 'శిలాదిత్య' అనే బిరుదు ఉండేది. ఏడవ శతాబ్దంలో భారతదేశంలో పర్యటించిన చీనీ యాత్రికుడు హ్యూన్‌త్సాంగ్ రచనల్లో విషయాలు స్పష్టంగా ఉన్నాయి. ఆయన రచనకు తర్వాత కాలంలో హిందీ అనువాదం కూడా అందుబాటులో కొచ్చింది. అందువల్ల ఏమాత్రం అనుమానం లేకుండా, మనం ఈ విషయాన్ని అర్థం చేసుకోవచ్చు. హర్షుడికి యుద్ధ వీరుడిగా ఎంత పేరుందో దాన వీరుడిగా అంతకన్నా ఎక్కువ పేరుంది. దయార్ద్ర హృదయుడు కాబట్టే, ప్రజలు ఆయనను కోరుకుని రాజును చేశారు. తమ ప్రియ బాంధవుడిగా భావించారు. ఆ రోజుల్లో ఆయన చేపట్టిన దానధర్మాలను ఇప్పుడు మనం చేస్తున్న కుంభమేళాకు కొంత సంబంధముంది. ఇప్పుడు మనం చూస్తున్నది వైదిక ధర్మప్రబోధకులు తయారు చేసిన మేళా! హర్షుడు ప్రారంభించినప్పుడు దాని ఉద్దేశం వేరు. హర్షుడి రాజధాని కనౌజ్ (ఉత్తరప్రదేశ్). ఆయన త్రివేణి సంగమానికి వెళ్లి, అక్కడి నుండి అందరికీ దానాలు చేసేవాడు. ఆయన ఇచ్చే దానాలు స్వీకరించాలని జనం దూరదూర ప్రాంతాల నుండి తరలివచ్చేవారు. ఆ ప్రదేశాన్ని 'మహాదానభూమి' అని అనేవారు. మొదటి రోజు ఆయన బుద్ధుడి విగ్రహాన్ని కడిగి వైభవోపేతంగా పూలతో అలంకరించేవాడు. మొదటి రోజు ఆయన బుద్ధుడి విగ్రహాన్ని కడిగి వైభవోపేతంగా పూలతో అలంకరించేవాడు. తరువాత స్థానికంగా ఉన్న భిక్షులను, మేధావులను, పండితులను గౌరవించి వారికి కానుకలు ఇచ్చి సాగనంపేవాడు. నలంద, తక్షశిల విశ్వవిద్యాలయ అధ్యాపకుల్ని సత్కరించి కానుకలిచ్చేవాడు. ఆ తర్వాత ఇతర మతాలు పాటించేవారిని కూడా పిలిచి, మర్యాద పూర్వకంగా కానుకలు సమర్పించేవాడు. తరువాత వరుసలో విధవరాండ్రు, దుఃఖితులు, దరిద్రులు, రోగులు, అంగవైకల్యం ఉన్నవారు. ప్రార్థనా స్థలాల్లో పని చేసే మహంతులు, పాండాలు, పూజారుల వంటి వారికందరికీ వరుసగా దానాలు చేసేవాడు. తన చేతి వేళ్లకు ఉన్న ఉంగరాలు, మెడలోని రత్నాల హారాలు మొదలైన వాటిని కూడా దానం చేసేవాడు.ప్రజాధనం ప్రజలకు చేరిందంటే అంతకన్నా సార్థకత ఏముంది?" అని ప్రశాంతంగా ఊపిరి పీల్చుకునేవాడు. ఇలాంటి విషయాలన్నీ హ్యూన్‌త్సాంగ్ నోట్స్ వల్ల తెలుస్తున్నాయి. హర్షచక్రవర్తి దానగుణం ఏ స్థాయిలో ఉండేదో తెలుసుకోవడానికి ప్రచారంలో ఉన్న ఒక కథను పరిశీలిద్దాం ఒకసారి ఆయన త్రివేణి సంగమం చేరుకుని మహాదాన భూమి నుండి దానాలు చేశాడు. వంటి మీద ఆభరణాలు, చేతి ఉంగరాలు పైన ఉన్న వస్త్రాలు అన్నీ దానం చేశాడు. మొలకు ధోవతి తప్ప ఏమీ మిగలలేదు. అప్పుడు ఒకడు వచ్చి 'రాజా' అని చేయి చాపాడు. అప్పుడు ఇక ఏం చేయాలో తోచక, హర్షుడు పక్కన ఉన్న మహిళను అభ్యర్థించి ఓ కండువా తీసుకున్నాడు. ఆ కండువా తను చుట్టుకుని తన విలువైన ధోవతిని ఆ చేయి చాపి నిలుచున్నవాడికి అందించాడు.ఒంటి మీద ఉన్న గుడ్డలతో సహా ఆయన ప్రజలకు దానం చేసే వాడని ఆ కథ చెపుతుంది. దాని ఆధారంగా వైదిక ప్రబోధకులు నగ్న సన్యాసుల్ని, నాగ బాబాల్ని, అఘోరాల్ని కుంభమేళాలో చేర్చారు. ఉన్నదంతా ప్రజలకు, సమాజానికి దానమివ్వాలని శిలాదిత్య హర్షచక్రవర్తి చెపితే, దాన్ని కుంభమేళాగా మార్చి నీటిలో మునిగితే చాలు సర్వపాపహరణ జరుగుతుందని ఊదరగొట్టారు. హర్షుడు ప్రారంభించిన ఆ సంప్రదాయం ఆయన తర్వాత కూడా కొంత కాలం కొనసాగింది. జమిందారులు, ధనవంతులు, కొందరు ఆ మహాదాన భూమికి వచ్చి, నదీ స్నానాలు చేసి తమ దగ్గరున్న ధనం, బంగారం దానం చేసి వెళ్లేవారు. కాలక్రమంలో దానాలు ఆగిపోయి ఉట్టి స్నానాలు మిగిలాయిప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలకు మహా కుంభమేళా అనేది జీవితంలో ఒక్కసారి చూసే కార్యక్రమం. 2025 మహా కుంభమేళా 144 ఏళ్లకు వచ్చేది. పూర్ణ, అర్ధ కుంభానికి భిన్నంగా మహా కుంభమేళా ఉంటుంది. ఇది ప్రత్యేకమైనది. శక్తితో నింపుతుంది. లక్షలాదిమంది భక్తులు, సాధువులు, సన్యాసులు ప్రయాగ్ రాజ్ లో మహాకుంభమేళలో స్నానాల చేస్తారు.ఈ కుంభమేళాలో ప్రత్యేకంగా నిలిచే అఖారాల గురించి తప్పక ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి. భారతదేశంలో ఆక్రమదారులు, దోపిడిదారులకు వ్యతిరేకంగా పోరాడినప్పుడు అఖారాలు, సాధువులు హిందూ విశ్వాసాన్ని రక్షించడానికి వారి దంతాలు, గోర్లతో పోరాడారని చెప్తారు. మహా కుంభమేళలో కనపడే ఆరు అత్యంత, ప్రసిద్ధ అఖారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.వీళ్ళు చాలా ప్రసిద్ధి చెందిన పురాతమైన అఖారాలు. వీళ్ళు శైవ సంప్రదాయానికి చెందిన వారు. శివుడుని రక్షకుడిగా, పరిరక్షకుడిగా ఆరాధిస్తారు. నాగ సాధువులకు ప్రసిద్ధి చెందారు. ఒంటిపై బూడిదను పూసుకుంటారు. కొన్నిసార్లు శరీరంపై ఒక్క వస్త్రం తప్ప ఇంకేమీ ఉండదు.అఖారా సాధువులు ఆధ్యాత్మిక మేధోజ్ఞానోదయం పై దృష్టి పెడతారు. ఆధ్యాత్మికత, అభ్యాసం, సామాజిక కారణాలు ఇంకా ఎన్నో వాటిల్లో నిష్ణాతులైన సాధువులని వీళ్ళు తీసుకు వస్తారు. సన్యాసం గురించే కాదు జ్ఞానం, గ్రంధాల అధ్యయనం, బోధన గురించి కూడా వీరు చెప్తారు.ధ్యానం, యోగా, స్వీయ క్రమశిక్షణకు సంబంధించినది ఆధ్యాత్మిక అభ్యాసాల ద్వారా ఆత్మ అంతర్గత ప్రయాణం పై దృష్టి పెడతారు. వీరి సమూహం ఆదిశంకరాచార్యులచే నిర్వహించబడిందని.. కపిల మహామునిచే స్థాపించబడిందని చెప్తారు.కూడా శైవ సంప్రదాయాన్ని పాటిస్తారు. మహా కుంభ సమయంలో అఖారా సాధువులు ఆచారాలు, ఊరేగింపుల్లో పాల్గొంటారు. వినయం, భక్తితో వీరు జీవిస్తారు.విష్ణువుని ఆరాధిస్తారు. నిర్మోహి అఖారా సన్యాసులు శ్రీరాముని పట్ల భక్తికి ప్రసిద్ధి చెందారు. రామాయణ బోధనలతో జీవిస్తారు. భారతదేశంలో రామ మందిర ఉద్యమంలో కూడా భాగం అయ్యారు.నాథ్ సంప్రదాయంలో ఒక భాగం. శైవమతం, యోగా, తంత్ర సంప్రదాయాలను నమ్ముతారు. యోగి అయిన గురు గోరఖ్నాథ్ వంశానికి చెందిన వారు. యోగా, సన్యాసి అభ్యసల పట్ల అంకితభావానికి వీరు ప్రసిద్ధి చెందారు.

# బ్రాండ్ ఏపీ పునరుద్ధరణ లక్ష్యంగా సాగిన లోకేశ్ దావోస్ పర్యటన

- మొదటి పేజీ తరువాయి
ఒకవైపు గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి భేటీలు నిర్వహిస్తూనే మరోవైపు 8 రౌండ్ టేబుల్ సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానాలపై తమ గళాన్ని వినిపించారు. వివిధరంగాలకు చెందిన 9 మంది అంతర్జాతీయ నిపుణులతో సమావేశమై ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలపై చర్చించారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక ప్రకటించిన ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు, అమలు చేస్తున్న ప్రోత్సహాకాలు, పరిశ్రమలకు అనువైన పర్యావరణ వ్యవస్థ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో ఏపీ ప్రభుత్వ ప్రాధాన్యతలు, అందిస్తున్న ప్రోత్సాహకాలు పారిశ్రామికవేత్తలకు వివరించి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏపీ ఏవిధంగా అభివృద్ధి పథంలో పయనిస్తుందో ప్రత్యక్షంగా వివరించారు.

### అనుక్షణం ఏపీ బ్రాండింగ్ పైనే దృష్టి

ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలసి మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, మిట్టల్ గ్రూప్ అధినేత లక్ష్మీ మిట్టల్ వంటి దిగ్గజ పారిశ్రామికవేత్తలను కలసి పారిశ్రామికాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దృక్కోణాన్ని సాక్షాత్కరించారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలిసారిగా వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన మంత్రి లోకేశ్ ఒక్కక్షణం కూడా వృధా చేయలేదు. ఒకవైపు సమావేశాల్లో పాల్గొంటూనే ఖాళీ దొరికినపుడల్లా సీఎన్ బీసీ-టీవీ18, బిజినెస్ టుడే, ఎకనమిక్ టైమ్స్, బ్లూమ్ బర్గ్, మనీ కంట్రోల్ వంటి ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థల ప్రతినిధులతో ఇంటరాక్టివ్ సెషన్స్ కు హాజరై ఏపీలో పెట్టుబడులకు గల అనుకూలతలను వివరిస్తూ పారిశ్రామికవేత్తలను ఆకర్షించే ప్రయత్నం చేశారు. అంతర్జాతీయంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో తెస్తున్న సంస్కరణలు, ఫ్యార్మాస్యూటికల్, హెల్త్ కేర్, లాజిస్టిక్స్ రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను అంతర్జాతీయ వేదికపై నుంచి వివరించారు. డబ్ల్యూఈఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అంతరంగాన్ని ఆవిష్కరించారు.

### ప్రతికూల వాతావరణంలోనూ అడుగు ముందుకే

మైనస్ డిగ్రీల ప్రతికూల వాతావరణంలోనూ ఒకవైపు మంచువర్షం పడుతున్నా లెక్కచేయకుండా పట్టువదలని విక్రమార్కుడిలా దావోస్ రోడ్లపై నడుచుకుంటూ సమావేశాలకు హాజరై ఇతర రాష్ట్రాల ప్రతినిధులతో శెభాష్ అనిపించుకున్నారు. గురువారం తమ పుట్టిన రోజును కూడా పట్టించుకోకుండా రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ఉదయం నుంచే పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో చదివిన చదువు, ప్రపంచ బ్యాంకులో పనిచేసిన అనుభవంతో డబ్ల్యూఈఎఫ్ వేదికగా వివిధ రంగాలపై నిర్వహించిన సమావేశాల్లో అలవోకగా తన మనోగతాన్ని వెల్లడించారు. ప్రపంచ పారిశ్రామికవేత్తలతో సమావేశమైన సందర్భంలోనూ మంగళగిరి చేనేతలపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. బిల్ గేట్స్, లక్ష్మీమిట్టల్ తో సీఎం చంద్రబాబుతో కలసి సమావేశమైన సందర్భంలో మంగళగిరి శాలువాలతోనే వారిని ముఖ్యమంత్రుల చేతులమీదుగా సత్కరించారు. తాము కలిసిన పారిశ్రామికవేత్తలందరినీ మంగళగిరి చేనేత శాలువాతో సన్మానించి తమ అభిమానాన్ని చాటారు. తాను ఎక్కడున్నా తమ మనసు మంగళగిరిలోనే ఉంటుందని చెప్పే మంత్రి లోకేశ్ మాటల్లోనే కాకుండా చేనేతలపై తన మమకారాన్ని చేతల్లో చూపించారు. ఇక దావోస్ వెళ్లే ముందు మంగళగిరి చేనేత శాలువాలను ప్రత్యేకంగా ఆర్డర్ చేసి సిద్ధం చేసుకొని వెళ్లారాయన. ఎటువంటి ఆడంబరాలకు తావీయకుండా డబ్ల్యూఈఎఫ్ వేదికగా ఏపీ బ్రాండ్ కోసం లోకేశ్ చేసిన కృషి కార్యరూపం దాల్చి త్వరలోనే రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది.

# ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ ను ఏర్పాటు చేయనున్న రిలయన్స్

- మొదటి పేజీ తరువాయి
నిర్మించే దిశగా రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ అడుగులు వేస్తున్నారు. గుజరాత్ లోని జామ్ నగర్ లో ఈ భారీ సెంటర్ ను ఏర్పాటు చేయబోతున్నారు. దీని కోసం అధునాతన ఏఐ చిప్ లను రిలయన్స్ కొనుగోలు చేయనుంది. ఈ డేటా సెంటర్ మూడు గిగావాట్స్ సామర్థ్యంతో ఏర్పాటు కావచ్చని భావిస్తున్నారు. మన దేశంలో ఏఐ కంప్యూటింగ్ మౌలిక వసతులతో పాటు ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటుపై గత ఏడాది అక్టోబర్ లో రిలయన్స్, ఎన్విడియా చర్చలు జరిపాయి. ఆ సందర్భంగా ముఖేశ్ అంబానీ మాట్లాడుతూ... భారత్ లో ప్రతి ఒక్కరికీ ఏఐని అందుబాటులోకి తీసుకురావడమే తన లక్ష్యమని చెప్పారు.

# దిల్ రాజు ఇంట్లో కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్న ఐటీ అధికారులు

- మొదటి పేజీ తరువాయి
ఎంత వచ్చాయి? దానికి తగ్గట్టుగా లెక్కలు చూపించారా? అనే కోణంలో రెయిడ్స్ చేస్తున్నారు.గేమ్ ఛేంజర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాల నిర్మాత దిల్ రాజు నివాసం, కార్యాలయంలో వారు సోదాలు జరిపారు. నాలుగు రోజుల ఐటీ సోదాల్లో దిల్ రాజుకు సంబంధించిన పలు కీలక అంశాలను ఐటీ అధికారులు గుర్తించినట్టు సమాచారం. ఆయన ఇంట్లో కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఐటీ టీమ్ ప్రస్తుతం లీగల్ ఫార్మాలిటీస్ పూర్తి చేస్తున్నట్టు సమాచారం. దిల్ రాజు కూతురు హన్సితా రెడ్డి ఇంట్లో కూడా డాక్యుమెంట్లను అధికారులు వెరిఫై చేస్తున్నారు.

అటు, పుష్ప-2 సినిమాకు సంబంధించి రూ. 1,800 కోట్లకు పైగా ఆదాయం వచ్చినట్టు మేకర్స్ ప్రకటించారు. కానీ దానికి తగినట్టుగా పన్నుల చెల్లింపులు జరిగనట్టు ఐటీ అధికారులు గుర్తించారు. నాలుగు రోజులుగా 18 ప్రదేశాల్లో ఐటీ అధికారులు 55 బృందాలుగా ఏర్పడి సోదాలు నిర్వహించారు.

# ట్రంప్ ఆదేశాలతో 500 మందికి పైగా అరెస్ట్

- మొదటి పేజీ తరువాయి
తగినట్టుగానే ట్రంప్ ఆదేశాల మేరకు అమెరికా వ్యాప్తంగా 500 మందికి పైగా అక్రమ వలసదారులను పోలీసులు అరెస్ట్ చేశారు. వందల మందిని అమెరికా నుంచి డిపోర్ట్ చేశారు. ఈ విషయాన్ని వైట్ హౌస్ మీడియా సెక్రటరీ కరోలిన్ లెవిట్ వెల్లడించారు. ట్రంప్ బాధ్యతలను స్వీకరించినప్పటి నుంచి ఇప్పటి వరకు 538 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేశారు. వీరంతా లైంగిక నేరాలు, మాదకద్రవ్యాల రవాణా, ఉగ్రవాదం తదితర కేసుల్లో నిందితులుగా ఉన్నవారే.

ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ట్రంప్ ప్రసంగిస్తూ... గత నాలుగేళ్లలో

(బైడెన్ ప్రభుత్వంలో) అక్రమ వలసదారులు పోటెత్తారని చెప్పారు. లక్షలాది మంది సరైన పత్రాలు లేకుండానే దేశంలోకి చొరబడ్డారని తెలిపారు. వీరంతా దేశ భద్రతకు, ప్రజల రక్షణకు ముప్పుగా మారుతున్నారని చెప్పారు. వలసదారుల కట్టడికి గట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంపై ఏపీ హైకోర్టులో పిల్

**పెన్ పవర్ డెస్క్:**ఈ సంక్రాంతి సీజన్ లో విడుదలై బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకున్న సంక్రాంతికి వస్తున్నాం చిత్రంపై ఏపీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. ఈ చిత్రం బడ్జెట్, వసూళ్ల విషయంలో క్విడ్ ప్రో కో జరిగిందంటూ ఈ పిల్ లో ఆరోపించారు. ఈ సినిమా అదనపు షోల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాలో జమ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ ఏపీ హైకోర్టును కోరారు. అంతేకాకుండా... ఐటీ, ఈడీ, జీఎస్టీ విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. విక్టరీ వెంకటేశ్, ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో యంగ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన చిత్రం సంక్రాంతికి వస్తున్నాం. ఈ చిత్రానికి దిల్ రాజు నిర్మాత. ఇప్పటికే దిల్ రాజు నివాసంలో గత నాలుగు రోజులుగా ఐటీ దాడులు నిర్వహించారు. దిల్ రాజు కార్యాలయంలోనూ సోదాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో, ఏపీ హైకోర్టులో పిల్ దాఖలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# మంత్రి ఉత్తమ్ కు తప్పిన ప్రమాదం

- మొదటి పేజీ తరువాయి
ఎనిమిది కార్లు ముందు బాగంలో స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంతో రోడ్డుపై ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కాన్వాయ్ లో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని తెలుసుకున్న మంత్రి ఉత్తమ్ తిరిగి బయలుదేరారు. పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ఈ విషయం తెలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫోన్ చేయగా.. తనతో పాటు ఎవరికీ ఏమీ కాలేదని, అంతా బాగుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

# రఘురామ చిత్రహింసల కేసు: నిందితుడు తులసిబాబుకు మూడ్రోజుల పోలీస్ కస్టడీ

- మొదటి పేజీ తరువాయి
తులసిబాబు ఏ6గా ఉన్నాడు. నాడు రఘురామను సీఐడీ అధికారులు అదుపులోకి తీసుకుని తమ కార్యాలయానికి తరలించారు. ఆ సమయంలో తన ఛాతీపై కూర్చుని హింసించింది తులసిబాబేనని రఘురామ స్పష్టం చేశారు. దాంతో పోలీసులు తులసిబాబును అరెస్ట్ చేశారు. ప్రస్తుతం తులసిబాబు గుంటూరు డిస్ట్రిక్ట్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు.

# ఎన్టీఆర్ రాజకీయాల్లో పెనుమార్పులు తెచ్చారు

- మొదటి పేజీ తరువాయి
కూడా ఈ పథకాలు అందేలా చూశాడని కొనియాడారు. బీహార్ మొదటి కాంగ్రెస్సేతర సీఎం కర్పూరీ ఠాకూర్ కూడా ప్రజలకు అద్భుతమైన పాలన అందించారని ప్రశంసించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల అభ్యున్నతికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు.

కర్పూరీ ఠాకూర్ విద్యార్థి దశ నుంచే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. మాతృభాషను పరిరక్షించుకునేలా హిందీ భాష ప్రోత్సాహానికి విశేష కృషి చేశారన్నారు. 70వ దశకంలో దేశంలో ఇందిరా గాంధీ పాలనకు వ్యతిరేకంగా జనతా పార్టీ ద్వారా నిశ్శబ్ద విప్లవం వచ్చిందన్నారు. ఆ ఉద్యమంలో కర్పూరీ ఠాకూర్‌ది కీలక పాత్ర అన్నారు. బీహార్‌లో మద్యపాన నిషేధం తీసుకువచ్చారన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటే నెహ్రూ కుటుంబం అన్నట్లుగా తయారైందని, భారతరత్న వంటి అత్యున్నత పురస్కారాలు కూడా ఆ కుటుంబానికే ఇచ్చుకున్నారని విమర్శించారు. దేశంలో నెహ్రూ కుటుంబం తప్ప మరెవరూ పాలన చేయకూడదని భావించారని, ఆ ఉద్దేశంతోనే అంబేద్కర్‌ను ఎన్నికల్లో ఓడించారని ఆరోపించారు. అంబేద్కర్ ఆలోచనలకు విరుద్ధంగా, రాజ్యాంగానికి విరుద్ధంగా కాంగ్రెస్ పాలన చేసిందని విమర్శించారు.

# రాజమండ్రి విమానాశ్రయంలో తప్పిన పెను ప్రమాదం

**పెన్ పవర్ డెస్క్:**రాజమండ్రి విమానాశ్రయంలో పెను ప్రమాదం తప్పింది. విమానాశ్రయంలో నూతన టెర్మినల్ భవనం నిర్మాణంలో ప్రమాదం చోటుచేసుకుంది. నూతన టెర్మినల్ భవనంలో కొంత భాగం కుప్పకూలింది. పిల్లర్లు కుప్పకూలడంతో ఈ ప్రమాదం సంభవించింది. అయితే ప్రమాదం జరిగిన సమయంలో కార్మికులు కొంత దూరంగా ఉండటంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. మరోవైపు ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై అధికారులు విచారణ చేపట్టారు. నాణ్యతాలోపం కారణంగా ఈ ప్రమాదం జరిగిందా? అనే కోణంలో ఆరా తీస్తున్నారు. నూతన టెర్మినల్ భవన నిర్మాణాలను ఇటీవలే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పరిశీలించారు. ఇది జరిగి నెల రోజులు కూడా గడవక ముందే టెర్మినల్ భవనం పిల్లర్లు కుప్పకూలాయి.

# ప్రభుత్వ పాఠశాలలో నా బర్త్ డే వేడుకలు నిర్వహించడం మనస్థాపానికి గురిచేసింది

ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నిన్న (జనవరి 23) పుట్టినరోజు జరుపుకున్నారు. అయితే, ఓ ప్రభుత్వ హైస్కూల్లో తన జన్మదిన వేడుకలు నిర్వహించడం పట్ల లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. "రాష్ట్రంలోని పాఠశాలలు, విశ్వ విద్యాలయాలను రాజకీయాలకు అతీతంగా తీర్చిదిద్దాలని చంద్రబాబు గారి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం జడ్పీ స్కూలులో విద్యార్థులతో నా బర్త్ డే వేడుకలు నిర్వహించినట్లు వచ్చిన వార్త నన్ను మనస్థాపానికి గురిచేసింది. ఇందుకు బాధ్యులైన వారిపై వెనువెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా ఏలూరు జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించాను. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని వారిని కోరుతున్నాను" అంటూ లోకేశ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# చారిత్రక సంపద కలిగిన కందుకూరి వీరేశలింగం జన్మ గృహాన్ని పర్యటక ప్రదేశంగా అభివృద్ధి చేయ్యాలి

**ఆనాటి ఘటనలు కళ్ళకి కట్టినట్టు త్రీడి ఎఫెక్టు ప్రదర్శన ఏర్పాటు చెయ్యండి**

**కలెక్టర్ పి.ప్రశాంతి**





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, జనవరి 24:**కందుకూరి వీరేశలింగం జన్మ గృహాన్ని చారిత్రిక జ్ఞాపకాలు, ఘటనలు భవిష్యత్ తరాలకు అందించటానికి అనువుగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అభివృద్ధి చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. స్థానిక వంకాయల వారి వీధిలో ఉన్న సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జన్మ గృహాన్ని మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్, ఆర్కియాలజీ సహాయ సంచాలకులు తిమ్మరాజు, కార్పొరేషన్ అధికారులతో కలిసి వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ చారిత్రక నేపథ్యం, వారసత్వ సంపద కలిగిన కందుకూరి వీరేశలింగం పంతులు జన్న గృహాన్ని అభివృద్ధి చేసి, సందర్శకులను ఆకట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ గృహాన్ని ఆనాటి స్మృతులు చెక్కు చెదరకుండా అభివృద్ధి పనులు చేపట్టడం ముఖ్యం అన్నారు. అదే సమయంలో ఈ గృహాన్ని సందర్శించడానికి వొచ్చే వారికీ ఆనాటి ఘటనలు అద్దం పట్టే విధంగా త్రీడి ఎఫెక్టుతో కూడిన ఒక ఫిల్మ్ డాక్యుమెంటరీ కూడా సిద్ధం చేసి, ప్రదర్శించాలని స్పష్టం చేశారు. మండువా లోగిలితో కూడిన ఈ చారిత్రక ఆధారాలు, ఆనాడు కందుకూరి వీరేశలింగం ఉపయోగించిన వస్తువులు, ప్రదేశాల్లో సజీవ సాక్ష్యం నిలిచే ఆకృతులలో అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. రాజమహేంద్రవరం ఒక పర్యాటక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక రాజధానిగా తనదైన ముద్ర వేసుకున్న దృష్ట్యా జిల్లాలోని దర్శనీయ స్థలాలో కందుకూరి వీరేశలింగం జన్మ గృహాన్ని సందర్శించే పర్యాటకులకు ఒక చక్కటి జ్ఞాపకంగా మిగిలి ఉండేలా పనులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్శనలో వితంతు వివాహ ఘట్టం, సమావేశ మందిరం, సమాలోచన మందిరం, వివేకా వర్ధిని పుస్తకం ముద్రణ యంత్రాన్ని, లైబ్రెరీ, నివాస ప్రాంతం, ప్రదేశాలను మునిసిపల్ కమిషనర్ తో కలిసి పరిశీలించి, అధికారులకి సూచనలను, సలహాలను ఇవ్వడం జరిగింది. అక్కడ చేతి వ్రాతతో ఉన్న ప్రదర్శనను తిలకించడం జరిగింది.

మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ వివరాలు తెలియ చేస్తూ, పురావస్తు శాఖ, రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులతో చారిత్రక ఆధారాలు దెబ్బతినకుండా కాపాడుతూ, భవిష్యత్తు తరాలకు అందించటానికి అనువుగా ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యటన లో మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్, ఆర్కియాలజీ సహాయ సంచాలకులు తిమ్మరాజు, ఆర్.ఎమ్.సి.ఎస్ ఈ జి.పాండురంగారావు, ఆర్ ఎమ్ సి ఈ ఈ ఆలీ, ఈ ఈ మాధవి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జీజీహెచ్ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి





- ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్
- సమిష్టిగా పనిచేసి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలి
- కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ జనవరి 24 :**కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు,అధికారులు సమిష్టిగా పనిచేసి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు.శుక్రవారం కలెక్టరేట్ లో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ పట్టణం ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా జీజీహెచ్ అభివృద్ధి కమిటీకి నూతనంగా నియమితులైన గౌరవ సభ్యులు, వివిధ విభాగాల వైద్య అధికారులు హాజరయ్యారు. మెడికల్ ఎక్యుప్మెంట్, సివిల్ వర్క్, అంతర్గత రహదారుల నిర్మాణం, కొత్త వాటర్ ట్యాంకు నిర్మాణం, పార్కింగ్ ప్రదేశం, స్ట్రక్చర్స్, ర్యాలీలు, ఎన్టీఆర్ ఆరోగ్య సేవలు ద్వారా అందిస్తున్న వైద్య సేవల వివరాలు, ఎంఆర్ఐ స్కానింగ్ కు ఫిలిమ్స్, ఫైర్ సేఫ్టీ ఎక్యుప్మెంట్, మున్సిపల్ వాటర్ పైప్ లైన్లు వంటి ప్రధానాంశాలకు ఈ సమావేశంలో కమిటీ చర్చించింది.జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివిధ వార్డుల్లో పనిచేస్తున్న వైద్యులు ఇతర సిబ్బంది హాజరు, ఓపి, మందులు ఇచ్చే కౌంటర్ల దగ్గర రద్దీ లేకుండా చూడటం, వార్డుల్లో నిరంతర పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జీజీహెచ్ లోని మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వానికి నివేదిక పంపించడంతోపాటు వివిధ సంస్థల సామాజిక బాధ్యత కింద, నిధులు సమకూర్చుకొని జీజీహెచ్ అభివృద్ధికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.నూతనంగా నియమితులైన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, అధికారులు సమిష్టిగా పని చేసి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ..ఉమ్మడి తూర్పుగోదావరి పశ్చిమగోదావరి విశాఖపట్నం జిల్లాలో నలుమూలల నుంచి నిత్యం అధిక సంఖ్యలో ప్రజలు జీజీహెచ్ ద్వారా వైద్య సేవలు పొందుతున్నందున జీజీహెచ్ మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు.ఇదివరకే జీజీహెచ్ ను సందర్శించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా తన దృష్టికి కొన్ని సమస్యలు వచ్చాయని ఎంపీ తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో జీజీహెచ్ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయడం జరుగుతుందన్నారు.ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ జిల్లాలో అన్ని అభివృద్ధి కార్యక్రమాల కంటే ఆసుపత్రి అభివృద్ధి ఎంతో ముఖ్యమైనదన్నారు. కాకినాడ ఎంపీ ల్యాండ్స్ నిధులు అత్యధికంగా కేటాయించాలన్నారు. ఆసుపత్రిలో 500 పడకల ఎంసీహెచ్ బ్లాక్ భవనాలు నిర్మాణానికి 2014లో ప్రభుత్వము అనుమతి ఇవ్వడం జరిగిందని ప్రభుత్వం మారిన తర్వాత అవి నిలుపుదల అయిపోయాయని, ఆర్ఎంసీలో చదువుకుని డాక్టర్లు అయిన వారు పూర్వ విద్యార్థులు అందరూ రూ.40 కోట్లతో భవనాలు నిర్మించాలని నిర్ణయించారని వారందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు.ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.

ఎస్.లావణ్య కుమారి, డీఎంఅండ్ హెచ్వో డా జె.నరసింహ నాయక్, డిసిహెచ్ఎస్ ఎన్.స్వప్న, జీజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ ఎన్.శ్రీధర్, ఏపీ ఎంఎస్ఐడీసీ ఈఈ సీహెచ్ రత్నరాజు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయ కర్త డా.పీ.రాధాకృష్ణ,ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు అమన్ జైన్, అడగాలా శివ,ఇంటి.గంగా రాజేష్, వి.ఉమామహేశ్వరి,ఎం.లక్ష్మణమూర్తి, డాక్టర్ కొండమూరి సత్యనారాయణ,అడ్డగర్ల శివ, జీజీహెచ్ వివిధ విభాగాల అధిపతులు ఇతర వైద్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోరమాండల్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం





- పేద విద్యార్థులకు సైకిల్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ జనవరి 24 :**జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కాకినాడ రూరల్ మండలంలో వాకలపుడి వద్ద ఉన్న కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోరమాండల్ ఇంటర్నేషనల్ యూనిట్ హెడ్ సి.హెచ్. శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మొక్కను నాటారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గొల్లప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం నిమిత్తం రూ.16 లక్షల చెక్కు ను కోరమాండల్ సంస్థ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కు అందజేశారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా రూపొందించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్.. కోరమండల్ సంస్థ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఇటువంటి మంచి కార్యక్రమాన్ని కొరమండల్ సంస్థ నిర్వహించడం ప్రశంసనీయమని, ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. నేడు సమాజంలో బాలికల పట్ల జరుగుతున్న పలురకాల వివక్ష, హింస మొదలగు అంశాల గూర్చి ప్రస్తావిస్తూ బాలికలు చాలా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా తల్లిదండ్రులు మగ పిల్లలు సమాజంలో ఆడపిల్లలతో ఏ విధంగా ప్రవర్తించాలో కుటుంబంలో చిన్ననాటి నుంచే నేర్పించాలన్నారు. విజ్ఞాన వంతురాలైన తల్లి మాత్రమే తన కుటుంబాన్ని, పిల్లలను సక్రమంగా చూసుకోగలదని జిల్లా కలెక్టర్ తెలిపారు. బాలికలు చదువును నిర్లక్ష్యం చేయకుండా కనీసం డిగ్రీ వరకు కొనసాగించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని జిల్లాకు కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. అంతే కాకుండా జిల్లా యంత్రాంగం నుంచి లైంగిక వేధింపులకు గురగాకుండా బాలికల రక్షణలో భాగంగా ప్రత్యేకంగా వాట్సాప్ టోల్ ఫ్రీ నంబర్ ను ఏర్పాటుచేసమన్నారు.

ఎవరికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా వెంటనే వాట్సాప్ నెంబర్ - 7331126044 కు మెసేజ్ చేస్తే వెంటనే స్పందించి వారికి రక్షణ కల్పిస్తామని జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. అనంతరం యూనిట్ హెడ్ సి.హెచ్. శ్రీనివాసరావు కోరమాండల్ చేపడుతున్న పలురకాల కమ్యూనిటీ అభివృద్ధి, బాలికల, మహిళా సాధికారత కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం ప్లాంట్ పరిసర ప్రాంతాలలో గల పలు ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న ప్రతిభావంతులైన, పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన 30 మందికి సైకిల్లు జిల్లా కలక్టర్ చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి వెంకట్, కోరమాండల్ పైనాన్స్ మేనేజర్ కృష్ణ కిషోర్, సి.ఎస్.ఆర్. మేనేజర్ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా రేషన్ డీలర్ల ఇంటర్వ్యూలు



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జనవరి 24 :** ఏజెన్సీలో తెల్ల రేషన్ కార్డుల లబ్ధిదారులకు సకాలంలో నిత్యవసర సరుకులు అందించే విధంగా ఖాళీగా ఉన్న 34 రేషన్ షాపులకు నిబంధన ప్రకారం కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్పశ్రీ పేర్కొన్నారు . శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ వారి కార్యాలయ ఛాంబర్లో ఏజెన్సీలో ఖాళీగా ఉన్న 34 రేషన్ డీలర్ల షాపులకు కమిటీ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాల్లో ఖాళీగా ఉన్న 34 రేషన్ డీలర్ల షాపులకు 308 మంది దరఖాస్తులు సమర్పించగా ఇందులో 305 మంది రేషన్ డీలర్ల రాత పరీక్షకు హాజరైనారని అదేవిధంగా పరీక్షకు హాజరైన వారందరినీ కమిటీ ద్వారా ఎంపికైన వారందరినీ రేషన్ డీలర్లుగా నియమించడం జరుగుతుందని ఆమె తెలిపారు. అదేవిధంగా రాజవోమ్మంగి మండలంలో 9 రేషన్ డీలర్ షాపులు, అడ్డతీగల మండలంలోని 2 రేషన్ డీలర్ షాపులకు, మారేడుమిల్లి మండలంలోని 7 రేషన్ డీలర్ షాపులకు, రంపచోడవరం మండలంలోని 5 రేషన్ డీలర్ షాపులకు, దేవి పట్టణ మండలంలోని 5 రేషన్ డీలర్ షాపులకు, గంగవరం మండలంలోని నాలుగు రేషన్ డీలర్ షాపులకు అదేవిధంగా వైరామవరం మండలంలోని 2 రేషన్ డీలర్ షాపులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇటువంటి అవకతవకలకు తావు లేకుండా కమిటీ ద్వారా క్షుణ్ణముగా ఒక్కొక్క అభ్యర్థికి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని సబ్ కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీలో ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావు, సిడిపిఓ సంధ్యారాణి, మండల విద్యాశాఖ అధికారి యం. రామకృష్ణ, ఏ ఎస్ ఓ విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

కార్యక్రమంలో పాల్గొన్న రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి

**గోకవరం పెన్ పవర్ జనవరి 24 :** స్థానిక ఆర్టీసీ డిపోలో నూతన బస్సును శుక్రవారం రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి తో కలిసి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్,జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతులనెహ్రూ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.మొదటగా బస్సులో ఆర్టీసీ అధికారులు,నాయకులతో కలిసి బొడ్డు వెంకట రమణ చౌదరి,నెహ్రూ తంటికొండ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.వీరికి ఆలయ ఛైర్మన్ బద్దిరెడ్డి అచ్చున్నదొర,ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డాది సత్యనారాయణలు ఆలయమర్యాదలతో స్వాగతం పలికగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తంటికొండకు నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డును పరిశీలించారు.ఎమ్మెల్యే ప్రారంభించిన నూతన బస్సును గోకవరం నుండి కాకినాడ సర్వీసుగా నడపనున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ మేనేజర్ యు రామన్నదొర ఇతర అధికారులు, టిడిపి నాయకులు గాజింగం సత్తిబాబు, మంగరౌతు రాము,పాలూరి



బోసుబాబు,బద్దిరెడ్డి బాబి,నాగా వెంకటపతి ఇతర మండల నాయకులు పాల్గొన్నారు.

# జనసేన కార్యకర్తకు ఆర్థిక సాయం అందజేత



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 24:**ఇటీవల మండలంలోని సంధిపూడి గ్రామానికి చెందిన ఖండవల్లి నాగేశ్వరరావు(47) అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ కుటుంబ సభ్యులకు గ్రామ జనసేన కార్యకర్తలు అండగా నిలిచారు. మృతుడు నాగేశ్వరరావుకు భార్య,ఒక కుమార్తె ఉన్నారు. సరైన నివాసము లేక పేదరికంలో జీవిస్తున్నారు. ఆ కుటుంబ సభ్యులకు జనసేన కార్యకర్తల సహకారంతో సమకూర్చిన 27500/- రూపాయల ఆర్థిక సాయాన్ని గ్రామ సర్పంచ్ తోట భవాని వెంకటేశ్వర్లు,ఎంపిటిసి సభ్యులు తోలేటి సంతోషి అంజిబాబు ఆధ్వర్యంలో అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ తోట భవాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలలో ప్రతి ఒక్కరము పనిచేస్తున్నామని,వారి కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ అండగా ఉంటుందని,ఆర్థిక సాయం అందించడానికి ముందుకు వచ్చిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి ఏసీ బహూకరణ




**గోకవరం పెన్ పవర్ జనవరి 24 :** టీటీడీ బోర్డు మెంబర్ ,స్థానిక శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పిలుపు మేరకు టీడీపీ నాయకులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ రాయవరపు శ్రీనివాసరావు కుమారుడు శ్రీ సాయిగౌతమ్ గతంలో ఇచ్చిన హామీ ప్రకారం శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రికి ఏసి బహూకరించారు.ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ వనజాకుమారికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ఏసిని అందజేశారు.ఆసుపత్రి అభివృద్ధికి తొడ్పాటు అందిస్తున్న రాయవరపు శ్రీనివాసరావును ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అభినందించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గాజింగం సత్తిబాబు, మంగరౌతు రాము,పాలూరి బోసుబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ పిట్టా అరుణ్ ఆసుపత్రి వైద్యులు,ఆసుపత్రి సిబ్బంది,కూటమి నాయకులు ఉన్నారు.

# ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 71వ బ్రాంచీ ప్రారంభం



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 24:** భారత ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు విశాఖట్నం రీజియన్ లో తన 71వ బ్రాంచీని జగ్గంపేటలోని గోకవరం రోడ్డులో ఏర్పాటు చేసింది. ఈసందర్భంగా శుక్రవారం బ్రాంచ్ మేనేజర్ ఎస్.రాగమల్లిక అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి విశాఖపట్నం రీజనల్ సీనియర్ మేనేజర్ బిజయ్ కేతన్ సాహు హాజరై బ్రాంచీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రీజియన్ చీఫ్ మేనేజర్ డి.శ్రీనివాసరావు, రీజియన్ ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బి.శివరామకృష్ణ, క్లరికల్ యూనియన్ జనరల్ సెక్రటరీ ఉమామహేశ్వరరావు, కాకినాడ, పెద్దాపురం, పిఠాపురం, రాజమండ్రికి చెందిన వివిధ బ్రాంచీ మేనేజర్లు, ప్రముఖులు కొత్త వీరభద్రరావు (శివ), కొత్త కొండబాబు, మానేపల్లి శివ, ముమ్మిడివరపు సురేష్, ఖాతాదారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీ ఒకరికి తీవ్ర గాయాలు




**అడ్డతీగల, పెన్ పవర్ ,జనవరి24:** అడ్డతీగల మండలం ఎల్లవరం గ్రామ సమీపంలో ఆర్టీసీ బస్సు, బైక్, ఢీకొన్న ఘటనలో బైక్ పై ప్రయాణిస్తున్న మర్రివీడు గ్రామానికి చెందిన, వీరభద్రరావు తలకు తీవ్ర గాయాలు అయినాయని ,ఎల్లవరం పీహెచ్సీలో ప్రధమ చికిత్స చేసి కాకినాడ రెఫర్ చేశారు . ఇతను వై. రామవరంమండలం పలకజీడి గ్రామంలో వారపు సంతకు వెళ్లిచేపల వ్యాపారం చేసుకుని కుటుంబాన్ని పోషించుకునేవాడు. చేపల వ్యాపారం తప్ప వీరికి ఎటువంటి జీవనాధారం లేదని వారి కుటుంబ సభ్యులు చేపల వేటతోనే జీవనాధారం సాగుతుందని ,వారి కుటుంబానికి వీరభద్రరావు పెద్దదిక్కనీ.గత కొన్ని రోజుల క్రితం వారి భావ అప్పారావు మృతి చెందగా, మొత్తం కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్నాడని ,వారి కుటుంబీకులు కన్నీరు మున్నేరుగా వినిపిస్తున్నారు. వారి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా పూర్తి న్యాయం చేయాలని గాయపడిన వీరభద్రరావుకు వారి కుటుంబానికి న్యాయం చేయాలని ఏలేశ్వరం మండలం మర్రి వీడుగ్రామస్తులు కోరుతున్నారు. ఈ యాక్సిడెంట్ పై పోలీసు వాళ్ళ వివరణ కోరగా ప్రస్తుతానికి ఎటువంటి కంప్లైంట్ రాలేదని వస్తే పూర్తి దర్యాప్తు చేస్తామని వారికి న్యాయం చేస్తామని పోలీస్ వర్గాలు తెలిపాయి.

# చెక్ పవర్ కోసం కార్యదర్శి ఇక్కట్లు

**సీతానగరం, పెన్ పవర్, జనవరి 24:**సీతానగరం మండలంలోరాపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ గన్నిన బ్రహ్మాజీ గత నవంబర్ లో మరణించడంతో కార్య దర్శిలపైనే భారం పడడంతో
గ్రామపంచాయతీ కార్యదర్శి నిధుల వినియోగం కోసం
చెక్ పవర్ లేకతరుణంలో వారి పరిపాలన గ్రామాలపైన అంటి ముట్టనట్టుగానే ఉంటున్నాయని చెప్పకనే చెప్పవచ్చు.
గ్రామపంచాయతీలో నిధులు ఉన్న అభివృద్ధి అంతంత మాత్రమేనని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇలా పల్లెల్లో వారు చుట్టపు చూపుగా గ్రామాలకు రావడంతో గ్రామపంచాయతీల పాలన అభివృద్ధికి నోచుకోలేక అస్తవ్యస్తంగా మారిపోయింది. స్థానిక ఎమ్మెల్యేకు పంచాయతీ కార్యదర్శి చెక్ పవర్ గురించి విన్నపించుకున్న సమస్యలు వెంటనే త్వరిగతిన పరిష్కరించండి అంటూ అధికారులకు ఎమ్మెల్యే బలరామకృష్ణ కు తెలిపిన చెక్ పవర్ గురించి ఇంతవరకు అధికారులు ఎందుకు పెడచెవ్విన ఎందుకు పెట్టారో తెలియని పరిస్థితి ఏర్పడింది,దీంతో పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని,
గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శులపైనే అధిక భారం పడడంతో పంచాయితీ కార్యదర్శి అయోమయాలకు గురి కావడం పరిపాటిగా మారింది.ఇప్పుడు పంచాయతీల ఖాతల్లో ఉన్న సొమ్ము కూడా తీయడానికి గ్రామాల కార్యదర్శికి నిధుల కోసం ఎదురుచూపులు చూస్తూ ఉండిపోయే పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పూర్తిగా అడుగంటు పోతున్నాయని దీంతో గ్రామపంచాయతీలో కొత్త పనులు చేపట్టే పరిస్థితి లేకుండా పోయి అభివృద్ధి అంతంత మాత్రంగా మారిపోయింది,ఇప్పటికే రాపాకగ్రామ పంచాయతీ గ్రామాల్లోని అత్యవసర పనులకు ఖర్చు చేయలేక కార్యదర్శిలూసతమతమగుతున్నారు. దీంతో పారిశుద్ధ కార్మికులకు జీతాలు చెల్లింపులు లేక నెలలు
గడుస్తున్నాయని సిబ్బందికి వేతనాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా గ్రామాలలో పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తులు, బోర్ల



మరమ్మత్తు పనులు,పంచాయతీ ట్రాక్టర్ల మెయింటెనెన్స్, గ్రామాల్లో విద్యుత్ దీపాల నెల నెల విద్యుత్ బకాయిలు ఇవన్నీ చెల్లించాల్సిందే ఇందుకు నిధులు లేకపోవడంతో ఈ బరువు బాధ్యతల గురించి అంటి ముట్టినట్టుగా వ్యవహరిస్తూ ప్రజలకు అసౌకర్యాలకు గురి చేస్తూ ఇలా వారి వారి పబ్బం గడుతు వెళ్లిపోవడం జరుగుతుంది.పంచాయతీ లో ఖర్చు విషయంలో ముఖం చాటేయడంతో భారమంతా పంచాయతీ కార్యదర్శులపైనే పడుతూ వారు తీవ్ర మను వేదనలకు గురవుతున్నా సందర్భాలు ఎన్నో ఉన్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా గ్రామాల పైన దృష్టి సారించి, గ్రామాల అభివృద్ధికి తోర్పడాలని పంచాయతీ కార్యదర్శికి చెక్ పవర్ ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు,

# జనసేనకు ఈసీ గుర్తింపుపై హర్షణీయం



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 24:** కేంద్ర ఎన్నికల సంఘం జనసేనను ఆంధ్రప్రదేశ్ లోని గుర్తింపు పొందిన పార్టీల జాబితాలో చేర్చి గాజుగ్లాసు గుర్తును రిజర్వ్ చేయడం హర్షణీయమని జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. శుక్రవారం జరిగిన ఒక ప్రయివేట్ కార్యక్రమంలో విలేకరులు దీనిపై తుమ్మలపల్లి రమేష్ ను అడగ్గా ఆయన తన అభిప్రాయాన్ని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో వంద శాతం విజయం నమోదు చేసిన పార్టీగా జనసేన రికార్డు సాధించిందన్నారు. పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాలతో పాటు రెండు లోక్ సభ స్థానాల్లో విజయం సొంతం చేసుకుందన్నారు. ఈ క్రమంలో గుర్తింపు పొందిన పార్టీగా నిలిచి గాజుగ్లాసు గుర్తును పొందడంపై రాష్ట్ర వ్యాప్తంగా జనసైనికులు సంబరాలు చేసుకున్నారన్నారు. తమ అధినేత పవన్ కల్యాణ్ కు పార్టీ అంటే తల్లి వంటిదన్నారు. జనసేన ఏదొక పార్టీలో విలీనమైపోతుందని రాష్ట్ర వ్యాప్తంగా అభిప్రాయపడ్డప్పటికీ పవన్ కల్యాణ్ ముందుండి పదేళ్లు పార్టీని నడిపించి కూటమి ప్రభుత్వాన్ని నెలకొల్పి గేమ్ ఛేంజర్ గా నిలిచారన్నారు.

## జీతాల బకాయిలు చెల్లించాలని ధర్నా




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 24:**ఏరియా ఆస్పత్రి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఐదు నెలల జీతాల బకాయిలు చెల్లించాలని కోరుతూ ధర్నా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఏరియా కమిటీ కార్యదర్శి మందలపర్తి హరీష్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు చెందిన కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి నెలల తరబడి జీతాలు ఇవ్వకపోతే వారెలా బతుకుతారని ప్రశ్నించారు.
ఐదు నెలల జీతాల బకాయిలు చెల్లించాలని కోరుతూ సమ్మె ప్రారంభించిన ఏలూరు సర్వజన ఆస్పత్రి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. ఏలూరు సిబ్బంది సమ్మెకు సంఘీభావంగా తాము ధర్నా చేపట్టామని తెలిపారు.
ఏఐటీయూసీ ఏరియా కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏరియా ఆస్పత్రులలో పారిశుద్ధ్యం, సెక్యూరిటీ సేవలను ముగ్గురు కాంట్రాక్టర్లు మాత్రమే నిర్వహిస్తున్నారని, వారు జీతాలు చెల్లించడంలో విపరీత జాప్యం చేస్తున్నారని, ఎన్నిసార్లు ఆందోళన చేస్తున్నా వారు పట్టించుకోవడం లేదని తెలిపారు. ప్రభుత్వం కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. జీతాలు చెల్లించని పక్షంలో తాము కూడా సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.
ఐదు నెలల జీతాల బకాయిలు చెల్లించాలని కోరారు. తమ నుండి వసూలు చేసి సంస్థకు చెల్లించకుండా బకాయి పడిన పి.ఎఫ్. సొమ్మును సంస్థకు వెంటనే జమ చేయాలని కార్మికులు నినాదాలు చేశారు. ఏఐటీయూసీ ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓ.వి రాజు , కార్యదర్శి మందలపర్తి హరీష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.లక్ష్మీనారాయణ తదితరులు నాయకత్వం వహించారు.

## రాష్ట్రవ్యాప్తంగా జిసిసి, సివిల్ సప్లై గోడౌన్స్ బంద్..




**అడ్డతీగల, పెన్ పవర్, జనవరి24,** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ అడ్డతీగల మండల కేంద్రంలోరాష్ట్ర వ్యాప్తంగా జిసిసి సివిల్ సప్లై హమాలీలకు కూలి రేట్లు పెంచుతూ జీవో వెంటనే విడుదల చేయాలని, 2024 దసరా సందర్భంగా ఇవ్వవలసిన యూనిఫామ్ ఇవ్వాలని, హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ,గోడౌన్స్ బంద్ లో భాగంగ శుక్రవారం ఉదయం 10 గంటలకి అడ్డతీగల జిసిసి హమాలీలు గోడౌన్స్ లో పనులు బంద్ నిర్వహించి, గోడౌన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని హమాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిసిసి హమాలిస్ యూనియన్ కార్యదర్శి ఎం .రాజబాబు ప్రసంగిస్తూ 2024 జనవరి నుండి పెంచవలసిన కూలి రేట్లు సంవత్సరకాలం గడిచిన ఇంకా జీవో విడుదల చేయకుండా, కాలయాపన చేయడం సహించరాని చర్య అని, రాష్ట్ర ప్రభుత్వ%శీ% వెంటనే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు . లేనిచో 26 జిల్లాల్లో రానున్న కాలంలో నిర్వాధికంగా పనులు బంద్ చేయడానికి కూడా హమాలీ లు వెనకాడ బోరిని తెలియజేశారు. హమాలీల బంద్ కు మద్దతు తెలుపుతూ, సిఐటియు నాయకులు పి. రామరాజు బంద్ లో వారికి సంఘీభావం తెలుపుతూ హమాలీల న్యాయమైన కోరికలను వెంటనే తీర్చాలని, లేకపోతే ఈ విషయాన్ని ఎక్కడ వరకు తీసుకువెళ్లడానికి వెనకాడ బోమని, ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి సిఐటియు వర్ధిల్లాలి అని నినాదంతో కార్మికులను ఉత్సాహపచడం జరిగింది.రెక్కల ముక్కలు చేసుకుని, కాయకష్టం చేస్తున్న హమాలీలు పట్ల ప్రభుత్వం సవతి తల్లి ప్రేమతో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలకు ఆహార ధాన్యాలు పంపిణీ చేయడంలో హమాలీలు చాలా కష్టపడుతున్నారని, వీరు యొక్క అనేక సమస్య లు పెండింగ్ లో ఉంచి పరిష్కరించకపోవడంతో అనేక ఇబ్బందులకు వీరి కుటుంబాలు గురవుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీలు ఐక్యంగా పాల్గొన్నారు.

## ఘనంగా బీహార్ మాజీ ముఖ్యమంత్రి జయంతి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 24:**బీహార్ మాజీ ముఖ్యమంత్రి, భారతరత్న కర్పూరీ ఠాకూర్ జయంతి శుక్రవారం పట్టణంలో నిర్వహించారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘ భవనంలో జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు బీహార్ ముఖ్యమంత్రిగా పనిచేసిన బహుజన నాయకుడని తెలిపారు. ఆయన జీవితమంతా సామాజిక న్యాయం కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, సమానత్వం సాధికారిక కోసం ఠాగూర్ తిరుగులేని నిబద్ధతో పనిచేశారని చెప్పారు. ఏ కులంలో పుట్టామన్నది ముఖ్యం కాదని, కులం కంటే గుణం గొప్పదని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలోబీసీ కులాల జేఏసీ అధ్యక్షుడు లంకా వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు కాశి, నాయీ బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షుడు మురళీకృష్ణ,పైబోయిన వెంకటరామయ్య, పైబోయిన రఘు,అడపా ప్రసాద్,మైలవరపు రాజేంద్రప్రసాద్,పాలూరి వెంకటేశ్వరరావు, గుండుమోగుల సురేష్, అడ్డగర్ల సూరి,చేపల రమేష్, నల్లగంచి రాంబాబు, బైనపాలెపు ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మితే క్రిమినల్ కేసులు

- ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జనవరి 24 :** ఏజెన్సీ లో అన్ని మండలాల్లోని మెడికల్ షాపులలో పెయిన్ కిల్లర్స్, యాంటీబయటిక్ మందులు రిజిస్టర్ డాక్టర్ ల యొక్క ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇవ్వకూడదు అట్లు ఇచ్చిన,ఎవరైనా అమ్మిన క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం హెచ్చరించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలోని ఏడు మండలాల్లో మెడికల్ షాపులలో ఎవరైనా యాంటీబటిక్, పెయిన్ కిల్లర్ మందులు ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మిన వారిపై ఎక్కడికక్కడ క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. అటువంటి వారిపై కూడా పోలీస్ కేసులు బనయించడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి హెచ్చరించారు.

# వ్యవస్థలపై పెత్తనాలొద్దు..

- లోపాలపై సలహాలు సూచనలు ఇవ్వండి...
- సీహెచ్సీ అభివృద్ధి కమిటీ
- సమావేశంలో నల్లమిల్లి...





**అనపర్తి పెన్ పవర్ జనవరి 24:** గత పాలకుల వోలె ప్రభుత్వ వ్యవస్థలపై పెత్తనాలు చలాయించవద్దని ఆ వ్యవస్థలలో ఏమైనా లోపాలుంటే సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సూచనలు సలహాలు ఇవ్వాలని వాటి పరిష్కారానికి మార్గాలు అన్వేషిస్తామని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం అనపర్తి ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ కొందరు వ్యక్తులు ఆసుపత్రిని అంటిపెట్టుకుని చందాలను వసూలు చేసే కార్యక్రమాన్ని చేపట్టే వారిని రాకుండా ఆసుపత్రిలోని అధికారులు సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ధర్మా మీటర్లకు, సిరంజిలకు, బీపీ మిషన్లకు చందాలు వసూలు చేసే సంస్కృతి కూటమి పాలనలో ఉండడానికి వీలు లేదన్నారు. ఏమైనా మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఎవరైనా సాంకేతికపరమైన యంత్రాలను బహుకరిస్తామంటే వారికి అనుమతి ఇవ్వండని అంతే అంతే తప్ప చిన్న చిన్న వాటిని ప్రజల నుంచి సేకరించొద్దంటూ డాక్టర్ రామగుర్రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 2019-24 మధ్య పాలనలో వంద పడకల ఆసుపత్రికి సంబంధించి చాలా హైడ్రామా నడిచిందని 100 పడకల ఆసుపత్రి వస్తే మన ప్రాక్టీస్కు ఇబ్బంది కలుగుతుందని అందుకోసం వంద పడకల ఆసుపత్రిని అనుమతించడానికి ఆలోచన చేస్తున్నానని నాటి ఎమ్మెల్యే అనపర్తి ఐఎంఏ సమావేశంలో మాట్లాడిన వీడియో నా దగ్గర ఉంది అన్నారు. ఆయన దుర్మార్గపు ఆలోచనను కట్టడి చేయటం కోసమే ఈ 100 పడకల ఆసుపత్రిని పూర్తిస్థాయిలో కూటమి ప్రభుత్వంలో మంజూరు చేయించడం జరిగిందన్నారు. అనంతరం 300ఎమ్ ఎ ఎక్సరే యూనిట్ ను, మూడు కంప్యూటర్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ విజేత హైస్కూల్లో ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం



**తాళ్లపూడి, పెన్ పవర్, జనవరి 24:**జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని తాళ్లపూడి శ్రీ విజేత హై స్కూల్లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు డా.జొన్నకూటి ప్రమోద్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి శుభాకాంక్షలు తెలియచేశారు. బాలిక విద్య ఆవశ్యకత వివరిస్తూ, బాలిక సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమములు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం కరుణ, గంగా రత్నం, సలోమి, ప్రత్యూష, ప్రసన్న, రోజీ, వజ్రం, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్లకు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

**గోకవరం పెన్ పవర్ జనవరి 24 :** డ్రైవర్స్ డే సందర్భంగా స్థానిక ఆర్టీసీ డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్లకు డిపోకు చెందిన అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. డిపో మేనేజర్ రామన్నదొర మాట్లాడుతూ పగలనక రాత్రనక పంచేంద్రియాలు కేంద్రీకరిస్తూ లక్షలాది ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేర్చుతున్న ఆర్టీసీ డ్రైవర్లు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాని అన్నారు.ట్రాఫిక్ సూపర్వైజర్ ఏ అప్పారావు, మెకానికల్ సూపర్వైజర్ ఏఎంఎఫ్ మూర్తి, సెక్యూరిటీ ఇంఛార్జి రామారావు, ఎస్టీఐ రామారావు తదితరులు డ్రైవర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థి స్థాయి నుండి బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి





- ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

**గంగవరం, పెన్ పవర్, జనవరి 24:**బాలికలు విద్యార్థి స్థాయి నుండే అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ ,ఎంఈఓ మల్లేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వగిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ( ఐసిడిఎస్ ) సిడిపిఓ సిహెచ్ లక్ష్మి ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాలలోనూ పోటీ పడుతున్నారని విద్యార్థి స్థాయి నుంచి అన్ని రంగాలలో పోటీ తత్వాన్ని బాలికలు అలవర్చుకోవాలని అన్నారు. పిల్లలకు లైఫ్ స్కిల్స్ పై ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు. బాలికలపై జరిగే నేరాలు, అఘాయిత్యాలు పై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు రూపుమాపేందుకు సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు బాలికలు విజయులు ఎలా సాదించాలి, అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి టి మల్లేశ్వరరావు, ఏఎస్ఐ రజాక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ వరలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ టి సత్యవతి, జయలక్ష్మి, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ సమైక్య సభ్యులు హాజరయ్యారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ పై జగ్గంపేటలో ప్రత్యేక ప్రచారం



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 24:** రోడ్డు ప్రమాదాలు నియంత్రించేందుకు జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం జగ్గంపేటలోని పలు ప్రమాదాల స్పాట్లలో యమధర్మరాజు వేషధారణలో ప్రత్యేక ప్రచారం నిర్వహించారు. ఎవరైతే రోడ్డు భద్రతా నియమాలు పాటించారో, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతారో, రాంగ్ రూట్లో ప్రయాణం చేస్తారో, నిర్లక్ష్యంగా ఎవరైతే వాహనాలు నడుపుతారో వారంతా తనకు ఇష్టమని యమధర్మరాజు డైలాగులతో వాహనదారులకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించి యమధర్మరాజుకు దూరంగా ఉండాలన్నారు. ప్రయాణికుల భద్రతపై ప్రత్యేక ప్రచారం చేస్తున్న జగ్గంపేట పోలీసులను పలువురు అభినందిస్తున్నారు.

# డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం.






**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 24:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ బాలికల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డా. డి సునీత అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ,ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారని కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని . పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారని వాటిని నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించే దిశగా భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్' పేరుతో ఒక కార్యక్రమం రూపొందించింది అన్నారు. అందులో భాగంగా 2008లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంతో జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రారంభించడం జరిగిందని, అమ్మాయిలు సాధారణంగా వారి జీవితంలో ఎదుర్కొంటున్న వివిధ రకాల సాంఘిక వివక్షత, దోపిడీని అరికట్టాలని అన్నారు. బాల్య వివాహాలు నిర్మూలించాలని అన్నారు. బాల్యవివాహం చేసిన వారెవరైనా నేరస్థులే. తల్లిదండ్రులు, సంరక్షుకులు, పురోహితులు, స్నేహితులు, ఇరుగుపొరుగువారు, బాల్య వివాహానికి అనుమతించిన కులపెద్దలు, వివాహ ఏర్పాట్లకు సహకరించిన వారందరూ నేరస్థులే. పెళ్లికి హాజరైనవారుకూడా నేరస్థుల వుతారని తెలియసేశారు. ఈ కార్యక్రమమలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ మాట్లాడుతూ ఆడమగ అనే తేడా లేకుండా అందరూ సమానమే భావనతో బ్రతకాలని, ఆడపిల్లలను గౌరవిస్తూ వారి పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం ఏలేశ్వరం పురవీధుల్లో విద్యారులందరూ ర్యాలీని నిర్వహించి, ఆడపిల్లలకు రక్షణ కల్పించాలి, స్లోగాన్స్ ఇస్తూ బాలాజి చౌక వద్ద మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో అధ్యాపకులు వి రామ రావు , కె. సురేశ్. శివప్రసాద్. వీరభద్ర రావు, ఎస్కె మదీనా, శ్రీ లక్ష్మి , కె బంగార్రాజు,మేరి రొసిలిన, పుష్పా , సతీశ్ అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# జగ్గంపేటలో జాతీయ బాలికా దినోత్సవం




**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 24:** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు సీడీపీఓ పూర్ణిమ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు టి.ఆదిలక్ష్మి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలని తెలియజేసారు. బాలికలు విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. తల్లిదండ్రులు బాలలపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రోజెక్టు కో ఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ మనదేశంలో జాతీయ బాలికల దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 24న జరుపుకుంటున్నామన్నారు. అనంతరం జగ్గంపేట నియోజకవర్గాన్ని బాల్య వివాహ రహితంగా మార్చుదామని అంబేద్కర్ సాక్షిగా నేను సైతం అని అందరితో సంతకాలు చేశారు. అక్కడి నుంచి ర్యాలీగా జగ్గంపేట సెంటర్ కు చేరుకుని మానవహారం గా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్, ఎపిఎం బి.ప్రశాంతి, పీహెచ్సీ డాక్టర్ శ్రీరామ్, లక్ష్మీ కాంతం, సిహెచ్ సి ఎ.లక్ష్మీ, మౌనిక ఇంఛార్జి హెచ్ఎం హస్రనా బేగం, సూపర్వైజర్లు సునీత, అమ్మాజీ, పులి ప్రసాద్, అంగన్వాడీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ బాలికల దినోత్సవం..




**అడ్డతీగల,పెన్ పవర్ ,జనవరి24:** స్థానిక ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో సీడీపీవో వై.సుధ ఆధ్వర్యంలో బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. పిల్లలకు చదువు యొక్క ప్రాముఖ్యత తెలియచేస్తూ, ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉండాలన్నరు. చదువు లో ను,ఆరోగ్యం లో బాగుండాలని, మంచి పోషకాహారం తీసుకోవాలన్నారు. అన్ని రంగాలలో మెలకువ కల్గి ఉండేలా ప్రోత్సహించటం జరిగిందన్నారు మరియు వారిని ఉత్సాహం గా ఉంచేలా బాలల దినోత్సవం గుర్తుండేలా, సిగ్నేచర్ క్యాంప్ నిర్వహించారు, పిల్లల్లు చాలా సంతోషించారు. విద్యార్థినిలకు వ్యాసరచన , ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విధ్యార్థినిలకు బహుమతులు అందజేసారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతిమతి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు పావని, వీరాయమ్మ, స్వర్ణ, బ్లాక్ కోఆర్డినేటర్ రవిరాజా, విధ్యార్థినిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఒక పాడి పశువు ఎకరం పొలంతో సమానం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 24:**ఒక పాడి పశువు ఎకరం పొలంతో సమానమని కోరుమిల్లి పశువైద్యాధికారి బి. క్రాంతి అన్నారు. శుక్రవారం పెంటపాడు మండలంలోని బి కొండేపాడు గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. దీనిని గ్రామ సర్పంచ్ కట్టా దానయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు వైద్యులు క్రాంతి మాట్లాడుతూ రైతులు పశు వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. మేలు జాతి పశు సంపద రైతుల సొంతం అన్నారు. పశు వ్యాధుల నిర్మూలన, నియంత్రణ పై రైతులు దృష్టి సారించాలన్నారు. పశు ఆరోగ్య శిబిరంలో 70 పశువులకు వైద్య సేవలు అందించారు. ఎదకురాని, చూలు కట్టని, గర్భకోశ వ్యాధులకు వైద్య సేవలందించారు. దూడలకు, కోళ్లకు నట్టల నివారణ మందు టీకా వేశారు. ఆల్ట్రా సోనో గ్రఫీ ద్వారా రెండు మాసాలు నిండని 20 పశువులకు చూడు నిర్ధారణ చేశారు. పశు వైద్యులు డాక్టర్ బి క్రాంతి, వైద్య సిబ్బంది ప్రదీప్, రణధీర్, శ్రీధర్ వైద్య సేవలందించారు. కూటమి నాయకులు మద్రే విఘ్నేశ్వరావు మాట్లాడుతూ పశు సంపద అధికంగా ఉన్న బి కొండేపాడు గ్రామానికి వైద్యాధికారి నిత్యం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. డాక్టర్ క్రాంతి సేవలు రైతాంగానికి ఉపయోగకరంగా ఉన్నాయని, ఎప్పుడు పిలిస్తే అప్పుడు వచ్చి వైద్య సేవలు అందిస్తున్నారన్నారు.

# పెద్దనాపల్లిలో పశు ఆరోగ్య శిబిరం ప్రారంభం.





**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 24:** మండల పరిధి పెద్దనాపల్లి గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి శుక్రవారం ప్రారంభించారు. ప్రభుత్వం జనవరి 20 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టింది.
పశు-సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏలేశ్వరం మండల వ్యాప్తంగా చేయతలపెట్టిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు పెద్దనాపల్లి గ్రామంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిబిరంలో ఎంపీపీ మాట్లాడుతూ పశు ఆరోగ్య శిబిరాలను పెంపుడు జంతువులు, పాడి పశువులు గల రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తొలుత గో పూజ చేసిన అనంతరం శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించిన పశువులకు సంబంధించిన రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాష్ , టీడీపీ నాయకులు సుంకర సత్తిబాబు, బుద్ధ ఈశ్వరావు, మండల వెట్నారీ డాక్టర్ వి ఏ ఎస్ వరలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల ద్వారా ఇంటింటి సర్వే

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం**



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జనవరి 24:** ఏజెన్సీలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఇంటింటి సర్వే ఆశ వర్కర్ల ద్వారా నిర్వహించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఛాంబర్ లో ఆశ కార్యకర్తల క్షేత్రస్థాయి ఆరోగ్య సేవలు పుస్తకం ఆశ వర్కర్లకు ప్రాజెక్ట్ అధికారి చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాల్లో 19 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోగల గ్రామాలలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారిని అదేవిధంగా ఫీవర్ కేసులు గుర్తించేందుకు ఇంటింటి సర్వే ఆశ వర్కర్లు నిర్వహించేందుకు ప్రతి కార్యకర్తకు ఈ సర్వే బుక్కు ప్రతి ఆశ వర్కర్ కు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీ ఏడు మండలాల్లో 605 మంది ఆశ వర్కర్లు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఆయావ్యాధులకు ఉచిత మందులు అందజేయాలని అదేవిధంగా 9 నెలలు నిండిన గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ చేసే విధంగా ఎక్కడికి అక్కడ తగు చర్యలు తీసుకొని అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ ఏడిఎం%డ%హెచ్ఓ డాక్టర్ జి. శిరీష, ఏపీ ఓ జనరల్. డిఎన్.వి రమణ, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావు, డిపిఎం అపర్ణ , ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు భోజనం ప్లేట్లు,బాటిల్స్ అందజేత



**అలమూరు, పెన్ పవర్, జనవరి 24:**మండల కేంద్రమైన అలమూరు కండ్రికపేట ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ ఏజిపి బూసి విద్యా ప్రసన్న విద్యార్థులకు భోజనం ప్లేట్లు, వాటర్ బాటిల్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.విద్యార్థులకు ఉచితంగా ప్లేట్లు అందించిన విద్యా ప్రసన్నని పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అద్దరి శ్రీనివాసరావు, సహోపాధ్యాయులు పిల్లి రాంబాబు, పాఠశాలవిద్యా కమిటీ చైర్మెన్ మేడపాటి ఆరవాలమ్మ, ముప్పిరి వెర్రియ్య,దిడ్డి రాము,నెల్లి చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత..



**అలమూరు, పెన్ పవర్, జనవరి 24:**అలమూరు మండలంలోని పెదపళ్ళ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బుడపర్తి శ్రీను(45) కాలేయం,కిడ్నీ సమస్యలతో ఇబ్బందులు పడుతుండగా గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ప్రస్తుతం బాధితుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇంటి వద్దకు చేరుకున్నాడు. సర్పంచ్ రాంబాబు బాధితుడు ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న సహాయమే అయినప్పటికీ ఎంతో కొంత వైద్యశాల ఖర్చులకు ఉపయోగపడతాయనే ఉద్దేశ్యంతో ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ఆర్థిక సాయం అందించే దాతలు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని ఆయన కోరారు.

## అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్న పెనుగొండ గ్రామం :సర్పంచ్ శ్యామలా సోని



**పెనుమంట్ర (పెనుగొండ ), జనవరి 24,పెన్ పవర్** :అభివృద్ధియే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పరుగులు తీస్తుందని సర్పంచ్ నక్కా శ్యామలా సోని అన్నారు.మండల కేంద్రం పెనుగొండలో స్థానిక సర్పంచ్ నక్కా శ్యామల సోని పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెనుగొండ శివాలయం వీదిలో రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసి, కోడి పందాల దిబ్బ రోడ్లును పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ టి ఎస్. ఎన్. మూర్తి, గ్రామ పంచాయితీ కార్యదర్శి టి. రత్నాకర్ రావు, హౌసింగ్ ఏఈ విద్యుత్ శాఖ ఏ ఈ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తోటనుకలిసిన గన్నవరం కోఆర్డినేటర్.



**మండపేట. పెన్ పవర్.జనవరి 24 :** పి గన్నవరం వైఎస్సార్‌సీపీ కో ఆర్డినేటర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గన్నవరపు శ్రీనివాసరావు శుక్రవారం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులును మర్యాద పూర్వకంగా కలిశారు. స్థానిక విజయలక్ష్మి నగర్లోని వైఎస్సార్ కార్యాలయంలో శ్రీనివాసరావు ఆయన అనుచరులతో తోట త్రిమూర్తులును కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఆయనకు కో ఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించడం పట్ల ఎమ్మెల్సీ తోట హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. గన్నవరంలోని స్థానిక నాయకులను సమన్వయం చేసుకుంటూ కార్యకర్తలకు అండగా నిలబడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గన్నవరం నాయకులు తోరం భాస్కరరావు, కొనుకు నాగరాజు, తోరం గౌతమ్, రావూరి బుజ్జి, నక్కా వెంకటేశ్వరరావు, జక్కంపూడి వాసు, సాధనాల రమేష్ పాల్గొన్నారు.

# సి.సి రోడ్లు, డ్రైన్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగుళ్ళ.

**మండపేట. పెన్ పవర్.జనవరి 24:**మండపేట మండలం ఇప్పనపాడు తాపేశ్వరం గ్రామాలలో నిర్మించిన సి.సి.రోడ్లు, డ్రైన్లు గోకులం షెడ్ ను శుక్రవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారంభించారు. తాపేశ్వరం గ్రామంలో రూ.44.00 లక్షల రూపాయలతో నిర్మించిన సి.సి రోడ్లు, డ్రైన్లు ను, రూ.2.30 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్ ను ఇప్పనపాడు గ్రామంలో రూ.34.60 లక్షలతో నిర్మించిన సి.సి రోడ్లు, డ్రైన్లు ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇప్పనపాడు తుల్యాభాగ గట్టుపై గల స్మశాన వాటికకు పోవు దారికి కొత్తగా రూ.3.50 లక్షలతో విద్యుత్ స్తంభాలు వేసి వీధిలైట్లు ఏర్పాటుచేయగా వాటిని ఎమ్మెల్యే వేగుళ్ళ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల పట్టాభిరామారావు, నూని వీర్రాజు చౌదరి, విత్తనాల గౌరి శ్రీనివాస్, తాపేశ్వరం సర్పంచ్ వాసంశెట్టి రాజేశ్వరి శ్రీనివాసు, ముత్యాల సత్తారావు, వేగుళ్ళ రామకృష్ణ, వాసంశెట్టి శ్రీను, చీకట్ల గోవిందు, వానపల్లి శ్రీను, లంకలపల్లి రాంబాబు, వాసంశెట్టి అంజి, వేగుళ్ళ గణేష్ కుమార్, యలమంచిలి రాజు, రిమ్మలపూడి సుబ్బారావు, ఇప్పనపాడు సర్పంచ్ కుంచె వీరవేణి ప్రసాద్, నైశెట్టి వీరవెంకట రమణ, చోడె పాపారావు, రిమ్మలపూడి వాసు, తిరుశూల బాసి, ఆనందరావు, పి.రాజు, రాజు, ముక్క శ్రీను, గుత్తుల చంద్రరావు, తదితర్లు పాల్గొన్నారు.



# అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్యం పై రైతులకు శిక్షణ




**వై.రామవరం, పెన్ పవర్, జనవరి 24:** అఖిలభారత సకశేరుక చీడల యాజమాన్యం పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం చవిటి దిబ్బల సచివాలయంలో శుక్రవారం జరిగింది.
ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం మార్టేరు శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గిరిజను ఉప ప్రణాళిక లో భాగంగా రైతుల శిక్షణ కార్యక్రమంలో వై. రామవరం మండలంలో కోతుల వలన జరిగే పంట నష్టం పై చర్చించడం జరిగింది. వివిధ రకాల పంటలపై వచ్చు చీడ పీడల నివారణ, ఎరువులు యాజమాన్య పద్ధతులపై రైతులుగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, వై. రామవరం వైస్ ఎంపీపీ వలాల విశ్వమ్మ, వై. రామవరం ఎంపీటీసీ కే.సుబ్బలక్ష్మి, వై. రామవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి వ్యవసాయాధికారులు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణదారులకు క్రెడాయ్ సేవలు అమూల్యం

**కాకినాడ.పెన్ పవర్ జనవరి 24 :** గృహ నిర్మాణంలో క్రెడాయి అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయశ్రీనివాస్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి(బాబు) పేర్కొన్నారు. క్రెడాయి కాకినాడ శాఖ ఆధ్వర్యంలో గృహోపకరణాలు, నిర్మాణ సంస్థలు,డవలెపర్స్, తదితర సంస్థలు కాకినాడ ఎస్ఆర్ఎంటి ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన మూడు రోజుల ప్రదర్శనను వారు ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గృహ నిర్మాణంలో ఆధునిక సాంకేతిక పద్ధతులు, గృహ రుణాలు, నూతన పోకడలు తదితర అంశాలపై నిర్మాణదారులు అవగాహన పెంపొందించుకునేందుకు ఇటువంటి ప్రదర్శనలు దోహదపడతాయని, క్రెడాయి చేపట్టిన ప్రదర్శన అభినందనీయమని అన్నారు. నూతన గృహ నిర్మాణదారులు, ఔత్సాహికులు ఈ అవకాశం వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో క్రెడాయి కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో సుమారు 70స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు.నిర్మాణంలో వినియోగించే ముడి వస్తువులు, గృహ రుణాలు, పరిజ్ఞానం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు.ఈకార్యక్రమంలో పలువురు బిల్డర్లు నగర ప్రముఖులు పాల్గొన్నారు.




# కలిగొట్లలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



**తాడేపల్లిగూడెం , పెన్ పవర్, జనవరి 24:**చలికాలంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయటం అభినందనీయం అని పలువురు వక్తలు అన్నారు. ఉండి మండలం కలిగొట్ల గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు క్లబ్ అధ్యక్షులు సత్తి బ్రహ్మారెడ్డి అధ్యక్షత వహించారు. ఉపాధ్యక్షులు డాక్టర్ గాదిరాజు రంగరాజు మాట్లాడుతూ సేవ చేయడంలో లయన్స్ క్లబ్ ఎప్పుడూ ముందుం టుందన్నారు.సాగిరాజు అప్పలరాజు ఆర్థిక సహకారం అందించారు. 60మంది వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు.రుద్రరాజు నరసరాజు, యశోదకృష్ణ,యువరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాగిత మహంకాళి, భూపతిరాజు హరినాధ్ రాజు, ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# దావోస్ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులు గుండు సున్నా

**వైసిపి జగ్గంపేట ఇంచార్జ్ తోట నరసింహం**




**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 24:** సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దావోస్ పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కు ఇటువంటి పెట్టుబడులు తీసుకురాలేకపోయారని గుండు సున్నా మాత్రమే మిగిలిందని వైసిపి జగ్గంపేట ఇంచార్జ్ తోట నరసింహం అన్నారు. శుక్రవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. మహారాష్ట్రకు రూ.3 లక్షల కోట్లు, తెలంగాణ రాష్ట్రానికి 4. 60 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయన్నారు. దావోస్ వేదికగా కూటమి సర్కారు నిర్వాకాలు బహిర్గతమయ్యాయన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో దేశంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఏపీ అంటేనే హడులెత్తిపోతున్నారు. పెట్టుబడులు కాదు కదా కనీసం ఇటువైపు చూడలేదు ఒక రూపాయి కూడా పెట్టుబడులు తీసుకురాని కూటమి ప్రభుత్వం, దావోస్ పర్యటన నారా లోకేష్ ను, ముఖ్యమంత్రిని కాని, ఉపముఖ్యమంత్రి కాని చేసేందుకు వేదికగా మారింది తప్ప, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, వేరే ప్రయోజనాలు లేవని తోట నరసింహం అన్నారు. అంతర్జాతీయ పారిశ్రామిక సంస్థ జేఎస్‌డబ్ల్యూ గ్రూపు ఏపీ అంటేనే, ముఖం చాటేయడం దీనికి తాజా తార్కాణం అన్నారు. టీడీపీ కక్షసాధింపు చర్యలతో ఏపీ రూ.3 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు కోల్పోయిందని తోట నరసింహం పేర్కొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ బాలికా దినోత్సవం

**కాకినాడ.పెన్ పవర్ జనవరి 24 :**స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం, ఉమెన్ గ్రీవెన్సెసెల్, ఐ డి ఎ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.
సమాజంలో ఆడపిల్లలు అభివృద్ధి బాటలో పయనించి, అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి, తద్వార సమాజ పురోగతి సాధించాలి. ఆడపిల్లలు ఏ రంగంలోను తక్కువ కాదని వారిని కాపాడినట్లయితే అమ్మను కాపాడినట్లే అనే సంకల్పంతో ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాల(స్వయం ప్రతిపత్తి)లో జాతీయ బాలికా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయ బాలిక దోనోత్సవంగా 2009 నుండి నిర్వహిస్తున్నారని, బాలికలకు అవసరమైన విద్యా వైద్యాన్ని అందించడం, తగిన సౌకర్యాలు కల్పించడం, వారి అభివృద్ధికై కృషి చేయడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. సమాజంలో ఆడపిల్లలే అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని, వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం చేస్తున్న స్త్రీ, శిశు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను, పథకాల పై అందరికి అవగాహన ఉండాలని అన్నారు. అనంతరం ఇటీవల వికసిత్ భారత్ యంగ్ లీడర్ డైలాగ్ 2025 పోటీల్లో జాతీయస్థాయిలో పాల్గొన్న ఎస్ అను భార్గవిని డాక్టర్ అడ్డాల సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, ఐ గౌరీ ప్రియ, విద్యార్థులు పాల్గొన్నారు.



# నేడు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఓటరు దినోత్సవ ర్యాలీ



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 24 :**జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 7 గంటల నుంచి భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ర్యాలీలో ఓటు హక్కు ప్రాధాన్యాన్ని వివరిస్తూ.. ప్రజలలో ఓటు చైతన్యాన్ని కలిగించనున్నారు. ఈ ర్యాలీ శనివారం ఉదయం 7 గంటల నుంచి జిల్లా పరిషత్ సెంటర్ లో ప్రారంభమై.. కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయం వరకు సాగనుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లపై అదనపు కమిషనర్ కేటి సుధాకర్ నగరపాలక సంస్థలోని సిబ్బందితో సమావేశమయ్యారు.

# గవర్నర్ విందుకు కాకినాడ విద్యార్థి బలరాం శివ ఎంపిక



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 24 :**76వ గణతంత్ర దినోత్సవం గవర్నర్ విందుకు కాకినాడ విద్యార్థి బలరాం శివ ఎంపిక

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జనవరి 26వ తారీఖున సాయంత్రం పూట గవర్నర్ గారు ఇచ్చే విందుకు కాకినాడ జిల్లా బెండపూడి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బలరాం శివ అనే విద్యార్థి ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్ తెలియజేశారు ఈ విద్యా సంవత్సరంలో బలరాం శివ తయారుచేసిన సూర్యుణ్ణి అనుసరించే సౌర పలకలు అనే ప్రాజెక్టు దక్షిణ భారత విశ్వేశ్వరయ్య మ్యూజియం వారు పుదుచ్చేరిలో నిర్వహించే వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయింది ఈ ప్రాజెక్టుకు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు సత్య శ్రీ గైడ్ టీచరుగా వ్యవహరించారు ఈ పాఠశాలలో గల అటల్ టింకరింగ్ ల్యాబ్ ఈ విద్యార్థి బంగారు భవితకు బాట వేసిందని జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ వినీల్ తెలియజేశారు

పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు శ్రీమతి నాగమణి విద్యార్థి బలరాం శివను గైడ్ టీచర్ సత్య శ్రీ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగం కృష్ణమూర్తిని అభినందించారు.

# స్త్రీలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నప్పుడే దేశాభివృద్ధి సాధ్యం

అసిస్టెంట్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 24 :**స్త్రీలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని అప్పుడే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని అసిస్టెంట్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన అన్నారు. స్థానిక కాకినాడ పిఆర్ ప్రభుత్వ అటానమస్ కళాశాలలో గురువారం జరిగిన ఇంటర్నేషనల్ ఉమెన్ లీడర్షిప్ కాన్క్లేవ్ అనే అంశంపై అంతర్జాతీయ సదస్సును కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి వి తిరుపాణ్యం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన అసిస్టెంట్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో స్త్రీలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని అప్పుడే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని తెలియజేశారు. డ్వాక్రా మహిళలు వారి యొక్క విజయ గాథలు అనే అంశంపై ఏ పద్మావతి ప్రసంగించారు. టి దీప్తి మాట్లాడుతూ ఆడపిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని ఏ విధంగా పెంపొందించుకోవాలో తెలియజేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ రేషు శుక్ల మహిళా సాధికారత అనే అంశంపై ప్రసంగించారు. శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ మహిళలు రాజకీయ రంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను ఏ విధంగా అధిగమించాలో తెలియజేశారు. ప్రొఫెసర్ భాస్కరరావు, డాక్టర్ పద్మజ సాహిత్యంలో స్త్రీ పాత్ర చిత్రణ అనే అంశంపై మాట్లాడారు, రాజమండ్రి ప్రభుత్వ కళాశాల కామర్స్ ఆచార్యులు డాక్టర్ ఏ. అన్నపూర్ణ, కెనరా బ్యాంక్ మేనేజర్ ఎం గాయత్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక రంగాల్లో ఏ విధంగా రాణించాలో వివరించారు.ఏ.ఎస్. డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం సువర్చల, ఎం అనంతలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో స్త్రీలు ఏ విధంగా వివక్షతకు గురవుతున్నారో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె ఆంజనేయులు మహిళా విభాగం కన్వీనర్ శ్రీదేవి కో కన్వీనర్ పి జ్యోతి ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు వై బుజ్జి డాక్టర్ ఎం సురేఖ ఏ పద్మావతి జి పావని సిహెచ్ వెన్నెల కమిటీ సభ్యులు ఐక్యూఏసి కోఆర్డినేటర్ ఏలియా పి సంజీవ్ కుమార్ పి విజయ్ కుమార్ బి చక్రవర్తి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలికలకు బంగారు భవితనిద్దాం...





**ఐసీడీఎస్ సూపర్వైజర్ లు పద్మావతి, కుమారి**

**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 24:** ర్యాలి గ్రామంలో రామకృష్ణ జిల్లా పరిస్థితి ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలికల దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని ఐసీడీఎస్ సూపర్వైజర్ లు పద్మావతి, కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. సమాజంలో బాలికల సంరక్షణ,అక్రమ రవాణా,బాల్య వివాహ నిర్మూలన,హక్కులు,ఆరోగ్యం, విద్య,సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై బాలికలకు అవగాహన కల్పించి వారికి బంగారు భవిష్యత్తును ఇద్దాం అన్నారు.ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ వర్కర్స్, పౌర సంస్థ,స్వచ్ఛంద సంస్థల అధికారులు హాజరై గ్రామ పురవీధుల్లో స్త్రీ లేకపోతే జననం లేదు,స్త్రీ లేకపోతే గమనం లేదు,స్త్రీ లేకపోతే జీవం లేదు,స్త్రీ లేకపోతే సృష్టి లేదంటూ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా సూపర్వైజర్ కుమారి మాట్లాడుతూ

జాతీయ బాలికా దినోత్సవంను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జనవరి 24 తేదీన భారతదేశ వ్యాప్తంగా జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటుందన్నారు. ఆడపిల్లల హక్కులు, సాధికారత సమానత్వం గురించి రిమైండర్‌గా పాటిస్తారని ఈ దినోత్సవాన్ని 2008 లో మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రారంభించిందన్నారు. లోతుగా పాతికపోయిన లింగ అసమానతలను పరిష్కరించడానికి జీవితంలోని ప్రతి రంగంలో బాలికలకు న్యాయమైన అవకాశాలను అందించడానికి మేల్కొలుపు కాల్‌గా పనిచేస్తుందన్నారు. ప్రారంభం నుండి జాతీయ బాలికా దినోత్సవం స్వరం లింగ ఆధారిత వివక్ష, బాల్య వివాహాలు, వనరులకు అసమాన ప్రాప్యత వంటి సమస్యలను లేవనెత్తడానికి ఒక వేదికగా మారిందన్నారు. సుసంపన్నమైన భవిష్యత్తు కోసం ఆడపిల్లల సాధికారత యొక్క ప్రాముఖ్యతను కూడా ఈ రోజు ప్రోత్సహిస్తుందన్నారు.

బాలికల పెరుగుదల సాధికారతను పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు విధానాలను ప్రారంభించిందన్నారు. సుకన్య సమృద్ధి యోజన, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ వంటి వివిధ పథకాలు దేశంలో ఆడపిల్లల సాధికారతకు వెన్నెముకగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు, ఐసీడీఎస్,రెవెన్యూ,పాఠశాలల ఉపాధ్యాయుల సిబ్బంది పాల్గొన్నారు.

# యార్లగడ్డ పంచాయతీ లో పశు ఆరోగ్య శిబిరం



**వై రామవరం, పెన్ పవర్ ,జనవరి 24 :** పశు ఆరోగ్య శిబిరాల నిర్వహణలో భాగంగా శుక్రవారం యార్లగడ్డ పంచాయతీలో శిబిరం నిర్వహించడం జరిగిందని వెటర్నరీ డాక్టర్ యు వీరేంద్ర తెలిపారు.

ఈ వైద్య శిబిరంలో 50 ఆవులు గేదెలకు, 86 మేకలకు, సుమారు 200 కోళ్ళకు నట్టల నివారణ మందులు, బలానికి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పల్లాల పద్మావతి, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, పశు వైద్య సహాయకులు పాల్గొన్నారని తెలిపారు.

# త్రాగునీరు కోసం కొత్త చేతిపంపు ఏర్పాటు



– ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్,

**వి.ఆర్.పురం పెన్.పవర్.జనవరి.24**మండలంలోని వి.ఆర్.పురం బీసీ కాలనీ హరిజనవాడ వీదిలో త్రాగునీరు కోసం నానా ఇబ్బందులు పడుతున్న ప్రజలకోసం శుక్రవారం చింతూరు ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ చారిటబుల్ సంస్థ ద్వారా చేతి పంపు బోరు ఏర్పాటు చేశారు.రహదారి ద్వారా వ్యవసాయ పొలాలకు వచ్చి పోయే రైతులకు వ్యవసాయ కూలీలకు గ్రామ ప్రజలకు అందరికీ ఉపయోగకరంగా ఉండే విధంగా కొత్త చేతి పంపు వేయడంతో చుట్టుప్రక్కల జీవిస్తున్న ప్రజలు చింతూరు ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్,కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు,బీరక సూర్య ప్రకాశరావు,బురక కన్నారావు, సవలం రాజు,హరిబాబు,సాయిబాబు,ఉంగుటూరి వెంకటేష్, బింగి సీతమ్మ,రెడ్డి,మెదుగు వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# శుభ్రతపై అవగాహనా కార్యక్రమం



**తాళ్ళపూడి, పెన్ పవర్, జనవరి 24:**తాళ్లపూడిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తాళ్ళపూడి పి.హెచ్.సి సిబ్బంది విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత గురించి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఎలా ఉండాలి, శుభ్రంగా ఎలా ఉండాలి అనే అంశాలను ఫిమేల్ హెల్త్ సూపర్వైజర్ ఎం.వేద కుమారి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం సంపతావల్లి, ఎం.ఎల్.హెచ్.పి తేజ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశువుల పెంపకంలో జాగ్రత్త వహించాలి



**కరప, పెన్ పవర్, జనవరి 24:** పశువుల పెంపకంలో జాగ్రత్తలు తీసుకుంటే లాభసాటిగా ఉంటుందని పశు సంవర్ధకశాఖ కరప సబ్ డివిజన్ ఏడీ డాక్టర్ ఎస్సీఎస్ సురేష్ బాబు అన్నారు. మండలం వలసపాకల గ్రామంలో శుక్రవారం పశు ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడారు. పశువుల్లో వచ్చే సీజనల్ వ్యాధులను వివరించి, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించి, ఆయన అవగాహన కల్పించారు.మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎం.రవికిరణ్ బాబు పాడిగేదెలు, గొర్రెలు, మేకలకు సాధారణ, గర్భకోశ వ్యాధుల నిర్ధారణ, చూడిపరీక్షలు చేసి, మందులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా శిబిరంలో 15 ఆవులకు, 45 పాడిగేదెలకు జలగ నివారణ మందులు, 120 గొర్రెలకు నట్టల నివారణ మందులు అందజేశారు.గ్రామసర్పంచ్ వాసంశెట్టి రామారావు, వెటర్నరీ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# బాలికలు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**కరప, పెన్ పవర్, జనవరి 24**: బాలికలు ఆత్మన్యూనతా భావాలను విడనాడి, వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటూ, ఉన్నతశిఖరాలు అధిరోహించాలని భీమాబాయి మహిళామండలి ప్రాజెక్ట్ డైరక్టర్ వాసంశెట్టి నందివర్ధన పేర్కొన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శుక్రవారం పెద్దాపురప్పాడులోని బిరుదా సూర్యనారాయణ(ఫకీర్రావు) జెడ్పీ ఉన్నతపాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బాలల లైంగిక వేధింపులు గురించి వివరించి, అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాడ్ టచ్, గుడ్ టచ్ గురించి వివరించి, ఆమె అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు చట్టవిరుద్ధమని తెలిపి, గ్రామాల్లో ఎక్కడైనా 18 సంవత్సరాలలోపు బాలకలకు వివాహాలు చేస్తుంటే వెంటనే సమీపంలోని పోలీసు స్టేషన్ కు కానీ ఉపాధ్యాయులులకుకానీ తెలియజేయాలన్నారు. నిర్భయ, పోక్సో చట్టాలు, గృహహింస నివారణ చట్టం. మహిళా రిజర్వేషన్ వంటి సదుపాయాలు కల్పించడం జరిగిందని, అందరూ వాటిని అవగాహన చేసుకోవాలన్నారు. బాలికలు బాగా చదువుకుని, ఉన్నతస్థితికి చేరుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పీడీ బీఎస్వీఎస్ ప్రసాద్. ఎస్. విజయదుర్గ, భీమాభాయి మహిళామండలి కార్యకర్తలు టి.అనిత, అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.




# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 24 :**కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో జరుగుతున్న 76వ గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా..డీఆర్వో జె.వెంకటరావు, ఆర్డీవో ఎస్ మల్లి బాబు, జెడ్పీ సీఈవో లక్ష్మణ రావు, డీఆర్డీఏ ఇంన్చార్జ్ పీడీ ఎ.శ్రీనివాసరావు ఇతర అధికారులతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యే గౌరవ ప్రజా ప్రతినిధులు అధికారులు, జిల్లా వాసులు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు వివిధ శాఖల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న కార్యక్రమాల వివరాలతో కూడిన శకటాలు, స్టాల్స్ ఏర్పాటును సకాలంలో పూర్తి చేయాలని ఆయన తెలిపారు.ఈ పరిశీలనలో జేసీ వెంట కాకినాడ రూరల్ తహసీల్దార్ కూమారి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ జేఏసి సమావేశంలో ఎమ్మెల్యే బండారు



**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 24:** మండల కేంద్రమైన ఆత్రేయపురం గ్రామంలో శుక్రవారం కొత్తపేట నియోజకవర్గ క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ మొదటి వార్షికోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అతిథిగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు పాల్గొన్నారు. సమావేశం అనంతరం జెఎస్సి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సత్యానందరావును దుశ్శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు,ముళ్లపూడి భాస్కరరావు,కోనాల అంబేద్కర్,చిక్కాల సత్యప్రసాద్,పాలింగి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఏ ఈ ఆర్ ఓ రామకృష్ణ




**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ,జనవరి 24:**ఉత్తమ "అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ "గా రంపచోడవరం తహసీల్దార్ పి. రామకృష్ణ ను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఎంపిక చేశారు.

ఎన్నికల నిర్వహణ, ఓటర్ల నమోదు ,ఓటర్ల జాబితా సవరణలు లో కనబరిచిన ప్రతిభ ఆధారంగా అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి ఉత్తమ అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ "గా రంపచోడవరం తహసీల్దార్ శ్రీ పి. రామకృష్ణ ను గుర్తించారు. ఈ నెల 25 వ తేదీ న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం లో జరుగు 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం అవార్డు ప్రాధాన్య కార్యకమానికి హాజరుకావాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి పిలువు అందినట్లు తాసిల్దార్ రామకృష్ణ తెలిపారు. మండలం నందు గల అందరి బి ఎల్ ఓ లు , ఎన్నికల సిబ్బంది ఉమ్మడి కృషి , శ్రమ వల్లనే ఎన్నికల విధులు సమర్ధవంతంగా

నిర్వహించగలిగానని, ఇందుకు అన్ని విధములు తగిన సూచనలు ఇస్తూ ముందుకు నడిపిన ఈ గుర్తింపు అందించిన అల్లూరి సీతారామరాజు జిల్లా కలక్టర్ %ు% జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్ మరియు రంపచోడవరం సబ్ కలక్టర్ %ు% ఎలక్టరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ కల్పశ్రీ కు ధన్యవాదములు తెలిపారు.

# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

**బాలికలు అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించిన పీవో**



**చింతూరు, పెన్ పవర్, జనవరి 24:**స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవము ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు వ్యాసరచన పోటీ, డ్రాయింగ్ కంపిటేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ బాలికలను ఉద్దేశించి ప్రసంగించారు. బాలికలు అందరు చక్కగా చదువుకుని అన్నీ రంగాల్లో రాణించాలని అదేవిధంగా విద్యార్థులు అందరు వారి య్నొక్క తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలని, క్రమశిక్షణతో జీవించాలని, మార్చి లో జరిగే పదవ తరగతి పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో ప్రధమ, ద్వితీయ మరియు తృతీయ స్థానాలలో గెలుపొందిన వారికీ బహుమతులు అందచేశారు. పాఠశాల గణిత, హిందీ, ఆంగ్ల ఉపాధ్యాయులతో పిల్లల యొక్క పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన బాలికలకు ఐటీడీఏ తరపున ప్రత్యేక బహుమతి అందిస్తానని అన్నారు.

జిల్లా ఉపవైద్యాధికారి పి పుల్లయ్య మాట్లాడుతూ చదువుతో పాటు ఆరోగ్యం కూడా చాలా అవసరం అని, రక్తహీనత బారినపడకుండా పిల్లలే వారి తల్లిదండ్రులకు అవగాహన కలిగించేవిద్ధంగా ఉండాలని చెప్పారు. మొదట 25 సంవత్సరాలు ఏ పిల్లలు అయితే కష్టపడతారు వారు లైఫ్ లో పైకి ఎదుగుతారు అని చెప్పియున్నారు. ఒకరికి ఒకరు సపోర్టుగా ఉంటూ తోటి వారికి సహాయం చేసే విధంగా ఉండాలని పిల్లలకు సూచించారు. అత్యున్నత స్థానాల్లో ఉన్న మహిళలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని, చదువుతోనే సాధికారత సాధించగలరని, సమాజంలో అసమానతలు తొలగాలి అంటే అందరూ బాలికలు ఉన్నత స్థానాల్లో ఉండే విధంగా కృషి చేయాలని అన్నారు.

ఎస్సై రమేష్ బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ, సామాజిక మాధ్యమాల్లో ఎవరు కూడా పర్సనల్ ఇన్ఫర్మేషన్, ఫోటోస్ షేర్ చెయ్యకూడదని, సమాజంలో బాలికలు, మహిళలు పైన జరుగుతున్న అటువంటి అన్యాయాలు పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని, వాటిని ఎదురించి పోరాడే విధంగా తయారువ్వాలని అన్నారు.

మండల రెవెన్యూ అధికారి చిరంజీవి మాట్లాడుతూ బాలికలు ఎటువంటి ప్రలోభాలకు లోనవ్వకూడదని మంచి స్థాయిలో ఉండాలన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి విజయగౌరి మాట్లాడుతూ బాలికలందరు చదువు పైన శ్రద్ధ చూపించాలని, అత్యున్నత స్థానాల్లో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహ నిర్మూలన చట్టం 2006, న్యూట్రిషన్, పోస్కో చట్టం మొదలగు అంశాలపై బాలికలకు అవగాహన కల్పించాలన్నా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాలకృష్ణ ,ఉపాధ్యాయ సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు విద్య ఎంతో అవసరం - నాగలక్ష్మి





**గోపాలపురం,పెన్ పవర్, జనవరి 24:**

అంతర్జాతీయ బాలిక దినోత్సవం అని పురస్కరించుకొని శుక్రవారం గోపాలపురం హైస్కూల్ లో కిషోర బాలికలకు ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ నాగలక్ష్మి మాట్లాడుతూ బాలికలు విద్యతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి సాధించాలన్నారు. చదువు ఎంత అవసరమో అంతకంటే ఆరోగ్యం ముఖ్యం అన్నారు. ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. అలాగే ఇటీవల ప్రభుత్వాలు ఎన్నో బాలికల చట్టాలను తీసుకొచ్చింది అన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాలికలు విద్యలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అందుకోవాలని అన్నారు. ప్రభుత్వాలు అన్ని రంగాల్లో మహిళలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నారని బాలికలు అభివృద్ధి చెందడానికి చదువు ఒక్కటే మార్గం కాబట్టి దానిపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల నుండి ర్యాలీ నిర్వహించారు.

# మోదుకూరులో పశు ఆరోగ్య శిబిరం

- పశుగణాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- పశు ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన చుండ్రు శ్రీనివాస్.





**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 24:**రాష్ట్రంలో పశుగణాభివృద్ధే ధ్యేయంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి పశు సంరక్షణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిచారించిందని మోదుకూరు పశు వైద్యాధికారి సుభాష్ చంద్ర తెలిపారు. ఆలమూరు మండలం మోదుకూరులో మండల పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎల్.అనిత అధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశు ఆరోగ్య శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రైస్ మిల్లు అసోసియేషన్ ఉపాధ్యక్షులు చుండ్రు శ్రీనివాస్ కూటమి నాయకులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో ఈనెల 21 నుంచి 30 వరకు పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి పశువులకు వైద్య సాయం మందులు పంపిణీ చేయనున్నట్లు వివరించారు.పశు వైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధుల చికిత్సలు, వ్యాధినిరోధక టీకాలు,నత్తల నివారణ మందుల పంపిణీ, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన సదస్సులు ఈ పశు ఆరోగ్య శిబిరాల్లో నిర్వహిస్తారని తెలిపారు. రైతులు వినియోగించుకుని ప్రయోజనం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పాడి రైతులు, వైద్యుల బృందం పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం



**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి 24:** మండలంలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని రావణా పల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాలలో జాతీయబాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడి పి ఓ విజయ కుమారి మాట్లాడుతూ... పిల్లలకు చదువు యొక్క ప్రాముఖ్యత తెలియచేస్తూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని, చదువు తో పాటు ఆరోగ్యం విషయంలో బాగుండాలని మంచి ఆరోగ్యం కలిగిన పోషకాహారం విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి అని సూచించారు, విద్యార్థులు అన్ని రంగాలలో మెలుకువలు కల్గి ఉండేలా ప్రోత్సహించటం పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఉత్సాహం గా ఉంచేలా బాలల దినోత్సవం గుర్తుండేలా సిగ్నేచర్ క్యాంప్ చేపించటం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు చాలా సంతోషించారు ఈ కార్యక్రమం లో స్కూల్ పిల్లలు, ఎంఈఓ రాంబాబు, సూపర్వైజర్లు సునీత, కనక మహాలక్ష్మి, బాలమణి, కొండమ్మ,, అంగన్వాడి కార్యకర్తలు,పాఠశాల టీచర్ లు, సిఆర్పి భాను, తదితరులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ అర్జీలు పునః ప్రారంభం కారాదు

జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్..




**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 24 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) లో వచ్చిన అర్జీలు పునః ప్రారంభం కారాదని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ జిల్లా అధికారులకు తేల్చి చెప్పారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలలో పరిష్కరించగా, మిగిలిన అర్జీలను పీజీఆర్ఎస్ కిందకు తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. కావున వాటిలో పరిష్కరించదగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మిగిలిన వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. పరిష్కారమయ్యే సమస్యలతో అర్జీదారుడు సంతృప్తి చెందాలని కలెక్టర్ వివరించారు. పరిష్కారం కాని సమస్యలకు తగిన కారణాలను వివరిస్తూ అర్జీదారుకు తెలియజేయాలని అన్నారు. పీఎం జన్ మాన్ పనులు,పీఎంఏవై 2.0 కింద నిర్మిస్తున్న గృహాలు వేగవంతం కావాలని అన్నారు. అనుమతులు పొంది నిర్మాణం కాని గృహాలను తక్షణమే గ్రౌండింగ్ చేయాలని సూచించారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే షోకాజ్ నోటీసులు జారీచేస్తామని, ఇచ్చిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పీ.ఎం.జీ.ఎస్.వై కింద జిల్లాలో రహదారులు నిర్మించుకునే అవకాశం ఉందని, కాబట్టి వాటి వివరాలు సేకరించాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్ఓ కె.హేమలత, కెఆర్ఆర్సీ ఎస్డీసి పి. ధర్మచంద్రారెడ్డి, డీసీహెచ్ఓ డా.బి.వాగ్దేవి, డీఎంహెచ్ఓ డా.ఎస్.భాస్కరరావు, నోడల్ అధికారి డా. ఎం.వినోద్ కుమార్, డీఆర్డిఏ, డ్వామా పీడీలు వై.సత్యంనాయుడు, కె.రామచంద్ర రావు,డీఈఓ డా. ఎన్.తిరుపతినాయుడు, డీపీఓ టి.కొండలరావు, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా పీఆర్ ఇంజినీరింగ్ అధికారి బి.చంద్రశేఖర్, జిల్లా ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారి ఓ.ప్రభాకరరావు, బీసీ సంక్షేమ శాఖాధికారి కృష్ణ, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేబుల్ ఆపరేటర్లకు మంచి రోజులు రానున్నాయి

- సీమాంధ్ర కేబుల్ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి:బైరెడ్డి పోతన రెడ్డి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 24:** కేబుల్ ఆపరేటర్ల పై గత ప్రభుత్వం వేసిన పెనాల్టీలను రద్దు చేస్తామని ప్రకటించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి సీమాంధ్ర కేబుల్ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బైరెడ్డి పోతన రెడ్డి. హర్షం వ్యక్తం చేశారు. జగన్ సర్కార్ ఆపరేటర్ల పై వేసిన 100 కోట్ల రూపాయల పెనాల్టీలను రద్దు చేస్తామని ఏపీ ఫైబర్ నెట్ సంస్థ చైర్మన్ జీవి రెడ్డి ప్రకటించారని ఒక ప్రకటనలో తెలియజేశారు. గత ప్రభుత్వం ఆపరేటర్ల పై అక్రమంగా వేసిన పెనాల్టీలను రద్దు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి పోతనరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఏప్రిల్ నెల నుండి సెట్ టాప్ బాక్స్ లను కూడా ఇస్తామని ప్రకటించడాన్ని స్వాగతించారు. ఇది తమ కేబుల్ ఆపరేటర్లకు ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందన్నారు. జగన్ సర్కార్ కేబుల్ ఆపరేటర్లను వేధించి, దోచుకుందని విమర్శించారు. సెట్ టాప్ బాక్స్ అద్దె కింద ఒక్కొక్క కనెక్షన్ కు 59 రూ.లు వసూలు చేసిందని అన్నారు. ఆ అద్దెను కూడా రద్దు చేసి కేబుల్ ఆపరేటర్లకు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఎంతో మేలు చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి పాలనలో రాబోయే రోజుల్లో కేబుల్ ఆపరేటర్లకు అన్నీ మంచి రోజులేనని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పోతన రెడ్డి పేర్కొన్నారు. కేబుల్ ఆపరేటర్ల పై పడిన పెనాల్టీలు, అద్దెల భారాన్ని రద్దు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఏపీ ఫైబర్ నెట్ సంస్థ చైర్మన్ జీవీ రెడ్డికి సీమాంధ్ర కేబుల్ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ధన్యవాదములు తెలిపారు. ప్రభుత్వానికి అందించిన సహకారంతో ఏపీ ఫైబర్ నెట్ విస్తరణకు తమ వంతు సహకారాన్ని సంపూర్ణంగా అందిస్తామని పోతన రెడ్డి తెలియజేశారు.

## దుడ్డుఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డిప్యూటీ డి ఎం ఎండ్ హెచ్ ఓ ఆకస్మిక తనిఖీ





**గుమ్మలక్ష్మీపురం జనవరి 24, పెన్ పవర్ :** గుమ్మలక్ష్మీపురం పరిధిలో గల, దుడ్డుఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శుక్రవారం నాడు పార్వతీపురం మన్యం జిల్లా, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ :- కె. పద్మావతి ఆకస్మిక తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె, హై రిస్క గర్భిణీ స్త్రీ మోటివేషన్ , మరియు ఎన్ సి డి సి డి మలేరియా సర్వేలెన్సు కోసం, డాక్టర్ ప్రవీణ్ గారిని, సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు, అంతేకాకుండా సంబంధిత రికార్డులను కూడా తనిఖీ చేసి,

అనంతరం దుడ్డుఖల్లు పంచాయతీలో గల చింతలపాడు గ్రామంలో ఎల్ సి డి సి ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి తగు చూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుడ్డుఖల్లు గ్రామ సర్పంచ్:- ఎన్. నీలావతి, డాక్టర్:- ప్రవీణ్ కుమార్, ఈవో:- వి.సత్యరాజు, ఏ.ఎన్.ఎం కళావతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరం





**పద్మనాభం,పెన్ పవర్, జనవరి 24 :**
పద్మనాభంమండలంలోని అయినాడు గ్రామపం చాయతీలో నా శుక్రవారం రెడ్డిపల్లి పశు వైద్య అధికారి లక్ష్మణరావు ఆధ్వర్యంలో శుక్రవారం. సచివాల యం పరిధిలో ఉచిత పశు ఆరోగ్య శిభిరంను స్థానిక సర్పంచి మామిడి శివరామ కృష్ణ, ఎంపీటీసీ కోరాడ రామేశ్వరరావు కలిసి ఏరియా వెటర్నరీ హాస్పిటల్ సహాయసంచాల కుల డాక్టర్ బి వెంకట రమణ ప్రారంభించారు. కార్యక్రమంలో గర్భకొశ వ్యాధి శిభిరంతో పాటు, 174 లేగ దూడలు,పాడి పశువులకు,550 గొ ర్రెలు మేకలు,400 కోళ్లకు నట్టల నివారణ మం దుతో పాటు,పాడి రైతులుకు లవణ మిశ్రమం ఇవ్వడం జరిగింది, పాడి రైతులు, గొర్రెలు, మేక లు పెంపకందార్లకు పలు ప్రభుత్వ పధకాలు, కా ర్యక్రమాలు పై అవగాహన కల్పించి తగు సూచ నలు చేశారు,
ఈ కార్యక్రమం లో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, పశువైద్య సిబ్బంది, సుజాత, సచి వాలయం సిబ్బంది తేజ, వేణుగోపాల్ పాల్గొన్నా రు.

## కోర్టు ధిక్కారంగా పరిగణించాలి విదసం

- కోడి కత్తి కేసు ఫిబ్రవరి 21కి వాయిదా
- హాజరు కాని మాజీ సీ.ఎం జగన్
- కోర్టు ధిక్కారంగా పరి గణించాలి విదసం డిమాండ్



**విశాఖ దక్షిణం,పెన్ పవర్, జనవరి 24 :**ఐదేళ్ళ నాటి సంచలన కోడి కత్తి కేసు విచారణ లో మళ్ళీ వాయిదా పడింది. ఎన్.ఐ.ఎ కోర్టులో కోడి కత్తి కేసు శుక్రవారం విచారణకు రాగా బె యిల్ మీద ఉన్న ముద్దాయి జనపల్లి శ్రీనివాస్ తన న్యాయవాది అబ్దుల్ సలీం తో కలిసి కోర్టు కు హాజరయ్యాడు పిర్యాదు దారు బాధితుడు మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి కోర్టు కు హాజరు కాకపోవడం తో కేసు ఫిబ్రవరి 21కి వాయిదా వేసినట్లు న్యాయవాది సలీం తెలిపా రు.కోర్టు ధిక్కార%శీ%గా పరిగణించాలి విదసం
కోడికత్తి కేసులో నిదితుడు శ్రీనివాస్ కు బెయిల్ మంజూరు అయి సంవత్సరం కావస్తుందని, గత మూడేళ్లుగా సాక్ష్యం చెప్ప డానికి జగన్ మోహ న్ రెడ్డి రాక పోవడం వల్ల కేసు ముందుకు కదల డం లేదని ఇలా వందల సార్లు కోర్టువాయిదాకు గైరు హాజరయ్యే వారిని కోర్టు ధిక్కరణ గా పరిగ ణించాలనీ విదసం కన్వీనర్ డాక్టర్ బూసి వెంక టరావు డిమాండ్ చేశారు.

# జైవిక్ అవార్డు గ్రహీత రవీంద్రను అభినందించిన కలెక్టర్...









**కురుపాం /పార్వతీపురం,పెన్ పవర్, జనవరి 24 :** జైవిక్ ఇండియా అవార్డు గ్రహీత ఆరిక రవీంద్రను జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అభినందించారు. అవార్డు గ్రహీత రవీంద్ర జిల్లా కలెక్టర్ ను శు క్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు లభించిన జైవిక్ అవార్డును గురించి వివరించారు. ఉత్తమ ప్రకృతి వ్యవసాయం విభాగంలో రవీంద్రకు దక్షిణ జోన్ లో మొదటి బహుమతి లభించింది. బహుమతి క్రింద లక్ష రూపాయలు నగదు, జ్ఞాపిక అందజేశారు.కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం, ఎంపెడా (%ూూజుణూ%) సౌజన్యంతో ఇంటర్నేషనల్ కాంపిటెన్స్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ అగ్రికల్చర్ సంస్థ ఈ అవార్డులను ప్రకటిస్తుంది. ప్రకృతి వ్యవసాయం చేస్తున్నవారికి కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జైవిక్ ఇండియా అవార్డులను ప్రధానం చేస్తారు. ఆంధ్ర ప్రదేశ్ ఆరు అవార్డులను దక్కించుకుంది. ఈ నెల 22వ తేదీన బెంగుళూరులో జరిగిన కార్యక్రమంలో బహుమతుల ప్రధానం జరిగింది. అందులో పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలం దుగ్గి గ్రామానికి చెందిన ఆరిక రవీంద్ర ఉండటం విశేషం. రవీంద్ర నాలుగు ఎకరాల్లో మూడు సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తుండగా, గత రెండు సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయం దిశగా దృష్టి సారించి వరి, పసుపు, చిరుధాన్యాలు, అపరాలు, జీడిలో అంతర పంటలు వేస్తున్నారు. దుగ్గి గ్రామం మొత్తం ప్రకృతి వ్యవసాయ గ్రామంగా మలచాలనేది యోజన అని రవీంద్ర అన్నారు. జైవిక అవార్డుతో మరింత స్ఫూర్తి కలిగిందని ఆయన చెప్పారు. అంగన్వాడీ, పాఠశాలల్లో ప్రకృతి సహజ సిద్ధంగా పండించిన కాయగూరలను సరఫరా చేసి ఆరోగ్యం కల్పించాలనేది సంకల్పమని ఆయన పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల్లో కూరగాయలను ప్రదర్శిస్తూ వాటి విలువలను వివరించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అభినందిస్తూ జిల్లాలో పెద్ద ఎత్తున ప్రకృతి వ్యవసాయం చేపట్టుటకు చర్యలు చేపడుతున్నామని అందులో భాగస్వామ్యం కావాలని కోరారు. జిల్లాకు చెందిన వ్యక్తికి అవార్డు రావడం సంతోషంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని అవార్డులు రావాలి ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ షణ్ముఖ రాజు తదితరులు ఉన్నారు.

## గణతంత్ర దినోత్సవం నాడు మాంసం దుకాణాలు బంద్

- ఆదేశాలు ధిక్కరించిన వారిపై కఠిన చర్యలు
- జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డా ఇ.ఎన్.వి.నరేష్ కుమార్



**గాజువాక :పెన్ పవర్,జనవరి 24:** జనవరి 26 ఆదివారం భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోగల జంతువధ, మాంస విక్రయములను నిషేధం ఉన్నందున జంతువధశాలలు, మటన్, చికెన్, చేపలు, మొదలైన మాంసాహారపు దుకాణాలకు సెలవు ప్రకటించడమైనదని హొటళ్ళ, రెస్టారెంట్లలో ఎటువంటి మాంసాహారాలను వినియోగించరాదని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డా.ఇ.ఎన్.వి.నరేష్ కుమార్ శు క్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.
జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్ చార్జ్ కమిషనర్ డాక్టర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జివిఎంసి పరిధిలో మటన్, చికెన్, చేపలు మొదలైన మాంసాహార అమ్మకాలు నిషేధించినందున శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ కార్యదర్శులు, శానిటరీ మేస్త్రీలు వారి సచివాలయం పరిధిలో గల మాంసం, చేపలు విక్రయ శాలలను మూసి వేయవలసినదిగా ఆదేశించామని తెలిపారు. కావున బహిరంగంగా మాంసం విక్రయదారులు మాంసాన్ని విక్రయించరాదని అందుకు విరుద్ధంగా అతిక్రమంచి దుకాణాలు తెరిచినా, మాంసాన్ని విక్రయించిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం తో పాటు అపరాధ రుసుము వసూలు చేయడం జరుగుతుందని ప్రధాన వైద్యాధికారి హెచ్చరించారు.

## పనులు లేక "వలస బాట" పట్టిన గిరిజనులు...!



**సరిపడా పనుల్లేక మైదాన ప్రాంతాలకు బూదరాళ్లవాసులు**

**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి 24:**కుటుంబ పోషణకు ఎంత కష్టమైనా, ఎంత దూరమైన వలస వెళ్లక తప్పని పరిస్థితి ఆ గిరిజనులకు ఏర్పడింది. స్థానికంగా చేతినిండా సరిపడ పనులు లేకపోవడంతో ఇంటిల్లిపాదిని పోషించుకునేందుకు మరొక గత్యంతరం లేని ఆ గిరిజనం వరస బాట పట్టారు. హైదరాబాదు, రాజమండ్రి, విజయవాడ తదితర ప్రాంతాలకు పొట్ట చేత పట్టుకొని వలస వెళ్తున్నారు. మండలంలోని బూదరాళ్ళ పంచాయతీ పరిసరాల మారుమూల గ్రామాల్లో ఉపాధిహామీ పథకం పనులు అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ ఆ పనులు చాలక ఈ గ్రామాల గిరిజనులు వలస వెళ్ళిపోతున్నారు. ఉపాధి హామీ పని దినాలు చాలడం లేదని, అయినా పనులు పూర్తిగా లేవని, తమ పిల్లలను చదువులకు, ఇతర ఖర్చులకు డబ్బులు లేని పరిస్థితి ఏర్పడుతోందని, ప్రస్తుత ప్రభుత్వం తమకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందించడం లేదని ఆరోపిస్తూ వలస వెళ్తున్నారు. ఈ మేరకు గురు శు క్రవారాల్లో సుమారుగా 70నుండి 80 మంది వరకు వలస వెళ్లడం కనిపించింది. నూకరాయితోట, ముకుడుపల్లి తదితర గ్రామాలకు చెందిన గిరిజనులు భార్యాబిడ్డలను ఇంట వదిలి వలస వెళ్లారు. వలసలను నివారించడమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథక పనులు సంపూర్తిగా అందిస్తే వలసలు నివారించవచ్చునని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## మూడుగా "విభజిస్తే"నే అభివృద్ధి సాధ్యం...!

**జిల్లా కలెక్టర్ కు బూదరాళ్ల సర్పంచ్, పంచాయతీ ప్రజల వినతి**



**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 24:** దేశంలోనే విస్తీర్ణపరంగా అతి పెద్ద వైశాల్యంగల బూదరాళ్ల పంచాయతీ అభివృద్ధిలో మాత్రం వెనకబడి ఉందని, దీనికై పంచాయతీని మూడు పంచాయతీలుగా విభజించక తప్పదని స్థానిక సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, వార్డు మెంబర్ సాగిన సంజీవ్, ఇతర పంచాయతీ వాసులు జిల్లా కలెక్టర్ కి మొరపెట్టుకున్నారు. మండలంలో అతి మారుమూల బూదరాళ్ల పంచాయితీ పరిధిలో 36 గ్రామాలు, 8 వేలకు పైబడి జనాభా , విస్తీర్ణం పరంగా దేశంలోనే పెద్దది, అభివృద్ధికి నోచుకోని ఎన్నో కుగ్రామాలుగల ఈ పంచాయితీ కేంద్రం నుండి గ్రామాలకు, 50 కిలోమీటర్లు పైబడి దూరం ఉంటుందని, అలాంటి మేజర్ పంచాయితీ అభివృద్ధిలో ముందుకు పోవాలంటే పంచాయితీని నూతనంగా బాలరేవుల, పోకలపాలెం, గరిమండ మూడు కేంద్రాలుగా విభజన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని శు క్రవారం జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. ప్రజల సౌకర్యార్థం, పరిపాలన సౌలభ్యం కొరకు, నూతనంగా పంచాయితీ పునఃర్విభజన చేయాలని పాడేరులో జరిగిన మీకోసం కార్యక్రమంలో ఈ మేరకు లిఖితపూర్వకంగా విన్నవించారు. అవకాశం ఉంటే ఖచ్చితంగా విభజన చేస్తామని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ హామీ ఇచ్చారని సర్పంచ్ ముత్యాలమ్మ, వార్డ్ మెంబర్ సంజీవ్ తెలిపారు.

## రహదారి భద్రతా మహెూత్సవాలు.

- జిల్లా రవాణ శాఖ.



**పాడేరు,పెన్ పవర్ జనవరి 24.**అల్లూరి జిల్లా పాడేరు రహదారి భద్రత మహెూత్సవాలు 16.01.2025. వర్క్ నిర్వహించబడును పాడేరు పాత బస్టాండ్ నుండి తల సింగ్ వరకు ఉదయం 10.గంటలకు టు వీలర్ బైక్ హెల్మెట్ ర్యాలీ నిర్వహించరు జిల్లా రవాణా శాఖ అధికారులు ఈ ర్యాలీని ప్రారంభించారు ఈ ర్యాలీలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీ ఎస్ లీల ప్రసాద్ అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కే వాసు హెడ్మినిస్టర్ అధికారి జి శ్యాం ప్రభు పద్మ పూజిత షోరూం పాల్గొన్నారు

## డి. కొత్తూరు, రామ్ నగర్ లో పశు వైద్య శిబిరాలు...!

- పాడి రైతులు పశు వైద్య శిబిరాలను సద్వినియోగ పరుచుకోండి
- పశు వైద్యాధికారి రాజేష్, ప్రసన్న పిలుపు




**పెన్ పవర్ జనవరి 24 .** మండలం లోని రామ్ నగర్, డి కొత్తూరు గ్రామాలలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. శుక్రవారం మండలంలోని పశు వైద్యాధికారి డాక్టర్ కె రాజేష్ కుమార్ అధ్వర్యంలో "పశు ఆరోగ్య శిభిరాలు" ని ఏర్పటు చేసి 66 అనారోగ్య పశువులకు వైద్యం అందించారు, గర్భ కోశ వ్యాధులకు నివారణ మందులు పంపిణీ చేశారు ,అలాగే 188 పెద్ద పశువులు, 60 పెయ్యలు , 206 గొర్రెలు , మేకలకు నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించారు. అనంతర%శీ% పశు వైద్యాధికారి డాక్టర్ ప్రసన్న కుమార్ గ్రామ రైతులతో నిర్వహించిన సదస్సులో మాట్లాడుతూ... రానున్న కాలంలో పశువులలో వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పించి వాటిపై రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె రాజేష్ కుమార్ , డాక్టర్ ప్రసన్న కుమార్ , వెటర్నరీ అసిస్టెంట్ డి శ్రీనివాస్, ఏ హెచ్ ఏ లు వెంకటరమణ, శివ కుమార్ , ఈశ్వర్ రావు, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఖ్యాతిని చాటి చెబుతున్న మన జాతీయ గీతం






● మేయర్ హరి వెంకట కుమారి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 24.** :ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ కలం నుంచి జాలు వారిన ఆణిముత్యమైన మన జాతీయ గీతం జనగణ మన మన దేశ ఖ్యాతిని నలు దిశల వ్యాపింప చేస్తోందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మన రాజ్యాంగం 1950వ సంవత్సరం జనవరి 24వ తేదీన జనగణమన గీతాన్ని జాతీయ గీతంగా గుర్తించి మన రా జ్యాంగంలో పొందు పరిచిన సందర్భంగా శుక్ర వారం నగరంలోని ఎంవిపి కాలని ఎఎస్ రాజా కళాశాల మైదానంలో ఎ క్రియేటివ్ మేకర్స్ ఇన్ ఈవెంట్స్(యాక్మి) ఆధ్వర్యంలో నిర్వహించిన జనగణమన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమా నికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నోబెల్ బ హుమతి గ్రహీత రవీంద్ర నాథ్ ఠాగూర్ రచించిన జనగణమన మనదేశ పౌరులందరిలోనూ మం చి దేశ భక్తిని రగిలించడమే కాకుండా మన దేశ ఖ్యాతిని నలు దిశలా వ్యాపింప చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి నెల మూడో శనివారం శ్రమదానం చేసి మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన పిలు పు మేరకు స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షణలో విశాఖ నగరానికి నాలుగో ర్యాంక్ రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కాలుష్యాన్ని అరికట్టేందుకు మొక్కలు విరివిగా నాటాలన్నారు. వారానికి ఒక సారి పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ ద్వారా ప్రయాణం చేస్తే వాహ న కాలుష్యం కొంచెమైనా తగ్గుతుందన్నా రు. ఈ విధంగానే తాను ప్రతి సోమవారం తమ ఇంటి నుంచి జీవీఎంసీ కార్యాలయానికి బస్సులోనే వస్తున్నా నన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు యాక్మి స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పొలమరశెట్టి ప్రతాప్ విన్సెంట్ మాట్లాడుతూ జాతీయ గీతం జనగణమన ను మన రాజ్యాం గంలో పొందుపరిచిన జనవరి 24వ తేదీని తా ము గత కొన్ని సంవత్సరాల నుంచి ఈ విధంగా కార్యక్రమాలు చేస్తున్నా మన్నారు. తాము చేసి న కార్యక్రమాలకు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ తో సహా ఇప్పటి వరకు మొత్తం 7 రికార్డులు నమో దయ్యాయన్నారు. నగరంలోని వివిధ విద్యా సంస్థల నుంచి సుమారు రెండు వేల మంది హాజరైన ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఆళ్వార్ దాస్ విద్యా సంస్థల ప్రతినిధి సుంకరి రాహుల్, యాక్మీ సంస్థ ప్రతినిధులు బుద్ధ రాంజీ, పర్వేశ్, ఆనంద్ కుమార్, కౌశిల్ ఫెలిక్స్, మేరి హెలెనా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఈవెంట్ సిఎస్ఆర్ పార్టనర్స్ గా ఎస్ ఆర్ కె ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్, పైడా ఎడ్యుకేషనల్ ఇన్ని ట్యూషన్స్, మెడకవర్ హాస్పిటల్స్, ఆది లక్ష్మి జ్యుయలర్స్ వ్యవహరించారు.





## నేడు జాతీయ బాలికల దినోత్సవం

**కురుపాం / పార్వతీపురం, జనవరి 24:** జాతీయ బాలికల దినోత్సవంలో భాగంగా స్థానిక లయన్స్ కళ్యాణ మండపంలో జిల్లా స్థాయి బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమాన్ని నేడు నిర్వహించనున్నట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి డా. టి.కనకదుర్గ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. శనివారం ఉదయం 9.00 గం.ల నుంచి మధ్యాహ్నం 1.00 గం. వరకు కార్యక్రమం జరగనుందని, ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఆమె ఆ ప్రకటనలో వివరించారు.

## భూదాన్ భూములను ప్రభుత్వం పరిరక్షించాలి





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జనవరి 24** :కోట్లాది రూపాయలు విలువ చేసే భూదాన్ భూ ములను ప్రభుత్వం పరిరక్షించాలని సర్వ సేవా సంఘ్ మేనేజింగ్ ట్రస్టీ %ఽ% ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండల్ ఇంచార్జ్ మొహమ్మద్ హుస్సేన్ ఫరీద్ షేక్ కోరారు.విశాఖ జిల్లా పరదేశిపాలెం సర్వే నెం 132 లో భూధాన్ యజ్ఞ బోర్డ్ పేరున ఉన్న 50.56 ఎకరాల భూమిని, పరదేశి పాలెం గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 66/1, 66/4, 66/5 లో ఉన్న భూమిని సర్వ సేవా సంఘ్ మేనేజింగ్ ట్రస్టీ మొహమ్మద్ హుస్సేన్ ఫరీద్ షేక్, ఏ.పీ సర్వో దయ మండల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంబాబు నాయుడు మరియు రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. భూమి లేని పేదలకు 19 51లో ఆచార్య వినోబాభావే భూదాన్ ఉద్య మాన్ని చేపట్టి భూమిని సేకరించారని అలాంటి ఈ భూమి చాలా విలువైనదని, నగరానికి దూ రంలో ఉండటంతో ఈ భూమి అన్యాక్రాంతం అయ్యే అవకాశాలు ఉన్నాయని,భూమిని కాపా డి ప్రజా ఉపయోగ కార్యక్రమాలకు వినియోగిం చాలని, ఈ భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని ఏపీ సర్వోదయ మండల్ సభ్యుల కు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏపీ సర్వోదయ మండల్ ఉపాధ్యక్షురాలు వి.లత, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి డా.డి.దీన బంధు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రట రీ జి.రవి కుమార్, మహిళా కన్వీనర్ దత్తా మ ణి, కార్యవర్గ సభ్యులు, విశాఖ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వి త్రినాథరావు, అనకాపల్లి జిల్లా అధ్య క్షులు డి.పి. నాయుడు, అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి. హరిప్రసాద్ పాల్గొన్నారు.

## దుడ్డుఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డిప్యూటీ డి ఎం ఎండ్ హెచ్ ఓ ఆకస్మిక తనిఖీ

గుమ్మలక్ష్మీపురం జనవరి 24,మెట్రో వాయిస:

పెన్ పవర్(జనవరి 24) గుమ్మలక్ష్మీపురం పరిధిలో గల, దుడ్డుఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శుక్రవారం నాడు పార్వతీపురం మన్యం జిల్లా, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ :-ం కె. పద్మావతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె, హై రిస్క్ మోటివేషన్ , మరియు లెప్రసి సర్వే , ఎన్ సి డి సి డి , ఫీవర్ సర్వేలెన్స్ కోసం డాక్టర్ ప్రవీణ్ గారిని, సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు, అంతేకాకుండా సంబంధిత రికార్డులను కూడా తనిఖీ చేశారు. అనంతరం దుడ్డుఖల్లు పంచాయతీలో గల చింతలపాడు గ్రామంలో లెప్రసి సర్వే ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి తగు చూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి డాక్టర్:- ప్రవీణ్, ఈవో:- వి.సత్యరాజు, ఏ.ఎన్.ఎం కళావతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రీ సర్వేలో డాక్యుమెంట్లు పక్కాగా విచారించాలి





**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 24 :** రీ సర్వే పనుల్లో డాక్యుమెంట్లను పక్కాగా విచారణ చేపట్టాలని పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. పార్వతీపురం మండలం గోపాలపురం గ్రామంలో శుక్రవారం పర్యటించి రీ సర్వే పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే చేపడుతున్న గ్రామాల్లో ముందుగా సమాచారం అందించాలని, తగు రసీదులు పొందాలని స్పష్టం చేశారు. భూముల రీ సర్వేలో తలెత్తిన లోపాలను భూ యజమానికి ముందుగా నోటీసులో అందించాలని తద్వారా తదుపరిచర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. వివాదస్పద భూములకు సంబంధించిన వివరాలు ఆయా రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆయన అన్నారు. రీసర్వే లో ఎక్కడ లోపాలు ఉండరాదని అందుకు అవసరమగు అన్ని చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. రీ సర్వే తర్వాత తప్పులు లేని భూ రికార్డులు నెలకొల్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ.....





● ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూర్య చంద్ర.......

**నాతవరం పెన్ పవర్(జనవరి 24)** :జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అల్లాడ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అల్లాడ సురేష్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర చేతుల మీదుగా విద్యార్థులకు ఈ మెటీరియల్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ అల్లాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు . గత ఐదేళ్లుగా చారిటబుల్ ట్రస్ట్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందని చెప్పారు. విద్యార్థులంతా పదిలో ఉత్తమ ర్యాంకులు సాధించాలని, పదిలో సాధించిన మార్కుల ఆధారంగా విద్యార్థుల భవిష్యత్ ఆధారపడి ఉంటుందన్నారు.అనంతరం మధ్యాహ్నం భోజన పథకంలో భాగంగా స్కూల్ విద్యార్థిని, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్.ఎం.రవి శంకర్,ఉపాధ్యాయులు,జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పూడి చక్రవర్తి, టీడీపీ యువ నాయకులు పారిశ్రామిక వేత్త వెలగా వెంకట కృష్ణారావు, నాతవరం మండల జనసేన అధ్యక్షులు వెలగల వెంకటరమణ, మంగళా భాస్కర్, నీటి సంఘం అధ్యక్షులు శివలంక సత్యనారాయణ, చినరాజు, అశోక్, బల్ల అశోక్, పొన్నపు పోతురాజు పాల్గొన్నారు.



## మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి





**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 24:** మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖామాత్యులు గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శుక్రవారం గిరిజన ఉప ప్రణాళిక పథకంలో భాగంగా పార్వతీపురం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ శత శాతం రాయితీతో 6,11,250 చేప పిల్లలను పెద్దగెడ్డ జలాశయంలో విడిచిపెట్టారు. 80 నుండి 100 ఎం.ఎం.సైజుగల కట్లు 40 శాతం, రోహం 50 శాతం,మృగాల చేప పిల్లలు 10 శాతం రిజర్వాయర్ లో వదిలారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ మత్స్యకారుల అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ప్రతీ మత్స్యకారుడు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. జిల్లాలో మత్స్య సంపదను అభివృద్ధి పరచాలని సూచించారు. మత్స్యకారులకు అవసరమైన సామాగ్రిని కేటాయించేలా కృషి చేస్తానని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి వేముల తిరుపతయ్య, ఐటీడీఎ నోడల్ అధికారి బి.సత్యన్నారయణ, సాలూరు మత్స్య శాఖ అభివృద్ధి అదికారి వై.శ్రీదేవి, పాచిపెంట మండల టీడీపీ అధ్యక్షుడు పిన్నింటి ప్రసాద్ బాబు, పాచిపెంట మండల కార్యదరి గండేపు యుగాంధర్, పెద్దగెడ్డ నీటి సంఘం అధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా మత్స్యకార సంఘం నాయకుడు బర్రి చిన్ని అప్పన్న, కొటికిపేట సర్పంచ్ ఇజ్జడ అప్పునాయుడు, కొడికాళ్లవలస మత్స్య కార సంఘం అద్యక్షులు బచ్చుల జోగారావు, ఇతర టీడీపీ నాయకులు, మత్స్యకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సుగంధద్రవ్యాల నిమ్మగడ్డి పంటను విరివిగా పండించండి

- ఔత్సాహిక రైతులకు 50 శాతం వరకు సబ్సిడీ
- జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా వేయి ఎకరాల్లో సాగుకు శ్రీకారంలి
- జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 24:** జిల్లాలో సుగంధద్రవ్యాల నిమ్మగడ్డి పంటను పండించడానికి వాతావరణం అనుకూలంగా ఉంటుందని, కావున ఈ పంటను విరివిగా పండించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ రైతులకు పిలుపునిచ్చారు. స్వల్పకాలంలో అధిక దిగుబడి పంటగా దీన్ని గుర్తించడం జరిగిందని,ప్రక్క రాష్ట్రమైన ఒడిషాలోని ప్రతీ గ్రామంలోను రైతులు ఈ పంటను వేసి మంచి లాభాలు ఆర్జించారని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా వేయి ఎకరాల్లో నిమ్మగడ్డి పంటను రైతులు సాగుచేసేలా శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. తద్వారా జిల్లాలోని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు.ఈ పంటను పండించే రైతులకు రెండు విడతల్లో 50 శాతం వరకు ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ ఒక ప్రకటన జారీచేశారు. 2025 - 26 సం.రంలో ఎంఐడిహెచ్ పథకం కింద జిల్లాలో 1,000 ఎకరాల్లో నిమ్మగడ్డి సాగుకు రూ.100 లక్షల రాయితీని ప్రభుత్వం మంజూరుచేసినట్లు తెలిపారు. ఒక ఎకరాకు సుమారు 50 వేల మొక్కలు నాటాలని, మొక్కల కొనుగోలుకు రూ.20 వేలు ఖర్చు కాగా, అందులో గిరిజన రైతులకు 50శాతం సబ్సిడీని ఇవ్వనున్నట్లు చెప్పారు. మొదట విడతలో మొక్కల ఖర్చుపై రూ.6,000/-లు, రెండవ విడతలో సాగు ఖర్చుపై రూ. 4,000/-లు వెరశి రూ.10 వేల సబ్సిడీని విడుదల చేయనున్నట్లు తెలిపారు. బీసీ, ఎస్సి, ఇతర కేటగిరీల రైతులకు 40 శాతం సబ్సిడీతో మొదట విడత కింద రూ. 4,800/-లు, రెండవ విడతగా రూ. 3,200/-లు వెరశి రూ. 8వేల సబ్సిడీ సొమ్మును విడుదల చేయనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. కావున పొలం కలిగి, నిమ్మగడ్డి సాగుకు నీటి వసతి సౌకర్యం ఉన్న ఆసక్తి గల రైతులు తమ నివాస గ్రామాలలో ఉండే గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులను సంప్రదించి వివరాలను తెలుసుకుని, తమ వివరాలను నమోదు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు.

# స్టీల్ ప్లాంట్ లో ఏం జరుగుతోంది

**విశాఖపట్టణం, జనవరి 24, పెన్ పవర్:** వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం నేపథ్యంలో.. ఇటీవల కేంద్ర ప్రభుత్వం రూ.11,444 కోట్ల పునరుద్ధరణ ప్యాకేజీ ప్రకటించింది. దీనిపై రాజకీయ నాయకులు, కార్మిక సంఘాల నేతలు, మేథావులు స్టీల్‌ప్లాంట్ గురించి చర్చిస్తున్నారు.ప్రభుత్వంలో ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు.. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని అంటున్నారు. మరోవైపు స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం తీసుకున్న నిర్ణయాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. భద్రతా సిబ్బందిని తొలగిస్తున్నారు. ఇది ప్రైవేటీకరణలో భాగమేనని కార్మిక సంఘాల నేతలు చెబుతోన్నారు. ఏళ్ల తరబడి స్టీల్‌ప్లాంట్ ఆధ్వర్యంలో నడిచే ఫైర్ స్టేషన్‌ను ప్రైవేట్‌కు వ్యక్తులకు ఇచ్చేందుకు టెండర్లు పిలిచారు. ఇప్పుడు భద్రతా సిబ్బందిని కుదిస్తోన్నారు.దీనిని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఒకపక్క ప్యాకేజీతో హడావుడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. మరోవైపు ప్రైవేటీకరణ చర్యలు ఆపటం లేదని కార్మిక సంఘం నేత సీహెచ్ నర్సింగ్‌రావు విమర్శించారు. ఇప్పటికే కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో దాదాపు 800 మందిని రెన్యువల్ చేయలేదు. ఉద్యోగులు, అధికారులను వీఆర్ఎస్ పేరుతో పంపించే ప్రక్రియ సాగుతోంది. ఇంకోవైపు ఉద్యోగులకు ఇవ్వాల్సిన లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, ఎల్‌టీసీ, ఎల్ఎల్‌టీసీ, ఎల్‌టీఏ, హెఆర్ఏలు నిలిపివేశారు. దసరా, దీపావళి బోనస్ పూర్తిగా ఆపేశారుప్రధాన గేటు వద్ద ఉండే సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బందిని తగ్గిస్తున్నట్లు.. సీజీఎం (వర్క్స్)కు సీనియర్ కమాండెంట్ లేఖ రాశారు. సాధారణ షిఫ్టుల్లో లోపలికి, బయటకు వచ్చే సమయంలో వాహనాల తనిఖీలు చేసే సిబ్బందిని కుదించారు. జనవరి 22నుంచే తగ్గింపు వర్తించేలా లేఖలో పేర్కొన్నారు. దీంతో 10 నుంచి 12 మంది ఉండే సీఐఎస్ఎఫ్ సిబ్బంది స్థానంలో.. కేవలం నలుగురిని మాత్రమే ఉంచేందుకు నిర్ణయం తీసుకున్నారు.ఇప్పుడు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చే మెడికల్ స్కీంలో.. భారీ కోతలకు యాజమాన్యం ప్రతిపాదన చేసింది. ఆమోదం తరువాత త్వరలోనే ఇది అమలులోకి రానుంది. రిటైర్డ్ ఉద్యోగులకు గ్రూప్ మెడికల్ ఇన్సూరెన్స్ స్కీం (జీఎంఎస్) అందిస్తున్నారు. ఈ పథకంలో దంపతులకు రూ.6 లక్షల వరకూ మెడికల్ ఇన్సురెన్స్ వర్తిస్తుంది. దంపతులిద్దరూ ఇన్సురెన్సు వాటా



కింద రూ.2,600 ఏటా చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన నగదును స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం భరిస్తోంది.ఓపీడీ ఇద్దరికి రూ.16 వేలు ఇస్తారు. స్టీల్‌ప్లాంట్ ఆసుపత్రిలో వైద్యం చేసుకుంటే ఉచితం. బయట ఎక్కడ పరీక్షలు చేయించుకున్నా, మందులు కొనుగోలు చేసిన ఓపీడీ నగదు రీయింబర్స్‌మెంట్ చేస్తారు. ఇప్పుడు ఆ విధానాన్ని మార్చారు. ఉద్యోగులు 30 శాతం కట్టాల్సి ఉంటుంది. దీనివల్ల రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలన్నింటిపై రూ.9 కోట్ల భారం పడుతోంది. ఓపీడీలో రూ.16 వేలులో సగానికి కోత విధించారు. దీనిపై కార్మిక, ఉద్యోగ సంఘాలు మండిపడుతోన్నాయి.మరోవైపు గొప్పగా చెప్పుకున్న పునరుద్ధరణ ప్యాకేజీకి సంబంధించిన విధివిధానాలు ఇప్పటికీ విడుదల కాలేదు. మొత్తం ప్యాకేజీ రూ.11,444 కోట్లు కాగా, మొదటి విడుతగా విడుదల చేసే రూ.10,300 కోట్ల విలువైన బాండ్లును ఏయే ఖర్చులకు ఉపయోగించాలో ఇంకా మార్గదర్శకాలు విడుదల కాలేదు. దీంతో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీపై అయోమయం నెలకొంది. ప్యాకేజీ పట్ల అనుమానులు వ్యక్తం అవుతోన్నాయి. ప్యాకేజీ కేవలం ప్రకటన మాత్రమేనా లేక కార్యరూపం దాల్చుతుందా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

ఇప్పటి వరకు 700 మంది ఉద్యోగులు, అధికారులు వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఇంకా ఈనెల 31 వరకు వరకు వీఆర్ఎస్‌కు దాఖలు చేసుకునేందుకు అవకాశం ఉంది. వీఆర్ఎస్ తీసుకునే వారి సంఖ్య పెరగనుంది. ప్రస్తుతం ఉన్న 12,300 మంది శాశ్వత ఉద్యోగులు ఉండగా.. వారిలో ఈ ఏడాది ఆగస్టులో 800 మంది రిటైర్డ్ కాబోతున్నారు. ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గనుంది.

# రిపబ్లిక్ పరేడ్ లో ఏటికొప్పాక బొమ్మలు

**విశాఖపట్టణం, జనవరి 24, పెన్ పవర్:** గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో ప్రదర్శనకు ఆంధ్రప్రదేశ్ ఏటికొప్పాక బొమ్మల శకటం (ఏటికొప్పాక బొమ్మలు- ఎకో ఫ్రెండ్లీ చెక్క బొమ్మలు థీమ్) ఎంపికైంది. తెలుగువారి సంప్రదాయాలను ప్రతిబింబించేలా అధికారులు ఈ శకటానికి రూపకల్పన చేశారు. ఇందులో ఏర్పాటుచేసిన శ్రీవేంకటేశ్వరస్వామి రూపం అందర్నీ ఆకట్టుకొనేలా ఉంది. ఇందులోనే వినాయకుడి ప్రతిమ, హరిదాసు, బొమ్మలకొలువు, చిన్నారుల ఆటపాటలకు సంబంధించిన చిత్రాలకు స్థానం కల్పించారు.అనకాపల్లి దగ్గరలోని వరాహనది ఒడ్డున ఉన్న ఏటికొప్పాక గ్రామం పేరుతో ఈ బొమ్మలు ప్రసిద్ధిగాంచాయి. 2020 ఆగస్టు 30న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశీయంగా తయారయ్యే బొమ్మలను ప్రోత్సహించాలని ప్రజలకు పిలుపునిస్తూ ఈ ఏటికొప్పాక బొమ్మల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "చెక్కతో తయారుచేసే ఈ బొమ్మల్లో ఎక్కడా వంపు కోణం కనపడకపోవడం విశేషం. ఏటికొప్పాకలాంటి పర్యావరణ అనుకూల బొమ్మలను ప్రోత్సహిద్దాం" అని ప్రధాని అందులో పిలుపునిచ్చారు.కర్ణాటక (లక్కుండి: రాతి చేతిపనుల ఊయల), గోవా (గోవా సాంస్కృతిక వారసత్వం), ఉత్తరాఖండ్ (ఉత్తరాఖండ్: సాంస్కృతిక వారసత్వం, సాహస క్రీడలు), హర్యానా ( భగవద్గీతను ప్రదర్శిస్తోంది), జార్ఖండ్ (స్వర్ణిమ్ జార్ఖండ్: ఎ లెగసీ ఆఫ్ హెరిటేజ్ అండ్ ప్రోగ్రెస్), గుజరాత్ (స్వర్ణిమ్ భారత్: విరాసత్ ఔర్ వికాస్), పంజాబ్ (పంజాబ్ జ్ఞాన భూమి), ఉత్తరప్రదేశ్ (మహాకుంభ్ 2025 - స్వర్ణిమ్ భారత్ విరాసత్ ఔర్ వికాస్), బీహార్ (స్వర్ణిం భారత్: విరాసత్ ఔర్ వికాస్ -నలంద విశ్వవిద్యాలయం), మధ్యప్రదేశ్ (మధ్యప్రదేశ్ కీర్తి: కునో నేషనల్ పార్క్- ది ల్యాండ్ చీతలు), త్రిపుర (శాశ్వత భక్తి: త్రిపురలో 14 దేవతల ఆరాధన - ఖర్చీ పూజ), పశ్చిమ బెంగాల్ ('లక్ష్మీ భండార్' ఒ 'లోక్ ప్రసార్ ప్రకల్ప' - బెంగాల్‌లో జీవితాలను శక్తివంతం చేయడం, స్వావలంబనను పెంపొందించడం), చండీగఢ్ (చండీగఢ్: వారసత్వం, ఆవిష్కరణ, స్థిరత్వం, సామరస్య సమ్మేళనం), ఢిల్లీ (నాణ్యమైన విద్య), దాద్రా నగర్ హవేలీ, డామన్ మరియు డయ్యూ (కుక్రి స్మారక చిహ్నంతో పాటు డామన్ ఏవియరీ బర్డ్ పార్క్ - భారత నావికాదళంలోని పరాక్రమ నావికులకు నివాళి) శకటాలు ప్రదర్శిస్తారు.సామాజిక న్యాయం, సాధికారత శాఖ (భారత రాజ్యాంగం, మన విరాసత్ (వారసత్వం), వికాస్, పథ్-ప్రదర్శక్ మూలస్తంభం), గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ (జంజాతీయ గౌరవ్ వర్ష్), మహిళ, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ (మంత్రిత్వ శాఖ సమగ్ర పథకాల కింద పోషించబడిన మహిళలు, పిల్లల బహుముఖ ప్రయాణం), నూతన ఒ పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (స్వర్ణిమ్ భారత్: వారసత్వం, అభివృద్ధి), గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (లఖ్‌పతి దీదీ), ఆర్థిక సేవల విభాగం (దేశం ఆర్థిక పరిణామంలో అద్భుతమైన ప్రయాణం), భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ (ఐఎండి) (తీవ్ర వాతావరణ పరిస్థితులను అంచనా వేయడం - ప్రాణాలను, జీవనోపాధిని కాపాడటం), పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ (స్వర్ణ భారత వారసత్వం, అభివృద్ధి దేశ స్వదేశీ పశువుల జాతులను స్థిరమైన గ్రామీణ వృద్ధికి చిహ్నాలుగా గౌరవించడం), మంత్రిత్వ శాఖ సంస్కృతి (స్వర్ణిమ్ భారత్: వారసత్వం,



అభివృద్ధి), సిపిడబ్ల్యుడి (పుష్ప శకటంతో 75 సంవత్సరాల భారత రాజ్యాంగం) శకటాలను ప్రదర్శించనున్నాయి. రిపబ్లిక్ డే పరేడ్‌లో తొలిసారిగా 'శశక్త్ ఔర్ సురక్షిత్ భారత్' అనే థీమ్‌తో త్రి-దళాల శకటం పాల్గొననుంది. ఈ మేరకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. జనవరి 26న 76వ రిపబ్లిక్ డే పరేడ్ సందర్భంగా ఉమ్మడిత్వం, సమైక్యత స్ఫూర్తిని ప్రదర్శిస్తూ, త్రి-దళాల శకటం కర్తవ్య పథంలో తొలిసారిగా ప్రదర్శించనున్నట్లు తెలిపింది. 'శశక్త్ ఔర్ సురక్షిత్ భారత్' అనే థీమ్‌తో ఈ శకటం సాయుధ దళాలలో ఉమ్మడిత్వం, సమైక్యత దృక్పథాన్ని ప్రదర్శిస్తుంది, ఇది జాతీయ భద్రత, కార్యాచరణ నైపుణ్యాన్ని నిర్ధారిస్తుంది.ఈ శకటం త్రివిధ దళాల మధ్య నెట్‌వర్కింగ్, కమ్యూనికేషన్‌ను సులభతరం చేసే జాయింట్ ఆపరేషన్స్ రూమ్‌ను వర్ణిస్తుంది. ఇది స్వదేశీ అర్జున్ మెయిన్ బ్యాటిల్ ట్యాంక్, తేజస్ ఎంకెఐఐ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్, అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్, డిస్ట్రాయర్ ఐఎన్ఎస్ విశాఖపట్నం ఒ రిమోట్లీ పైలట్ ఎయిర్‌క్రాఫ్ట్‌తో భూమి, నీరు, గాలిలో ఆపరేషన్‌ను ప్రదర్శించే యుద్ధభూమి దృశ్యాన్ని ప్రదర్శిస్తుంది. ఇది బహుళ-డొమైన్ ఆపరేషన్లలో త్రి-సేవల సినర్జీని ప్రతిబింబిస్తుంది. రక్షణలో 'ఆత్మనిర్భరత' సాధించాలనే దార్శనికతకు ఈ వేదికలు ఉదాహరణగా నిలుస్తాయి.

# శ్రీకాకుళంలో జీడీపప్పు రైతులకు టెన్షన్

**శ్రీకాకుళం, జనవరి 24, పెన్ పవర్:** శ్రీకాకుళం జిల్లాలో పలాసజీడిపప్పుకు అంతర్జాతీయంగా పెరుంది. అందుకే ఈ పట్టణానికి ఆనుకొని ఉన్న పరిసర ప్రాంతాల్లో జీడిపంట పండిస్తారు. ఈసారి జీడి పంట ఆశాజనకంగా ఉందని రైతులు అంటున్నారు. అయితే జనవరిలో కురిసే మంచు, ఇతర చీడపీడలను తలుచుకొని రైతులు భయపడిపోతున్నారు. అయితే చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే సమస్య ఉండదని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం జీడి పూత దశలో ఉంది. సాధారణంగా జీడిలో పూత అక్టోబర్, నవంబర్ నెలల్లో మొదలై జనవరి, ఫిబ్రవరి వరకు వస్తుంది. జీడిచెట్టుకు వచ్చిన పూతలో సుమారు 200 నుంచి 800 వరకు పూలు వచ్చిన ఆ స్థాయిలో మిగిలేది ఉండదు. జీడిపూతకు రావాలంటే సుమారు 25 రోజుల నుంచి 30 రోజులు పొడి వాతావరణం ఉండాలి. కానీ అదే టైంలో మంచు కురవడంతో ఏటా పూత నిలవడంలేదని రైతులు వాపోతున్నారు. మంచుకు తోడు టి దోమ జీడిమామిడిలో లేత చిగుళ్లు, పూత, పూత కాడలను, చిన్న కాయల రసం పీల్చడంతో నష్టం వాటిల్లితుంది. రసం పీల్చడంతో వచ్చే కాయలపై, చిగుర్లపై ఆ ప్రభావం పడుతోంది. దీంతో పంటనాశనమవుతుంది. దీనికి కొన్ని మందులు పిచికారీ చేస్తే సరిపోతుందని అధికారులు చెబుతున్నారుచెట్లు చిగురించినప్పుడు లీటరు నీటికి ల్యాండా సైహాలో త్రిన్ 0.6 మిల్లీ లీటర్లు లేదా అసిటామాప్రిడ్ 0.5 గ్రాములు కలిపి మొదట పిచికారీ చేయాలి. పూత కొమ్మలు కనిపించినప్పుడు రెండు, మూడు వారాల తరువాత ఇమిడాక్లోప్రిడ్ 0.6 మి.లీ లీటరు లేదా ప్రొఫెనోఫాస్ 1.5 మి.లీ, లీటర్ నీటికి కలిపి రెండోసారి పిచికారీ చేయాలి. కాయలు గోలీ సైజులో ఉన్నప్పుడు ల్యాండా సైహాలో త్రిన్ 0.6 మిల్లీ లీటర్లు లేదా ప్రొఫెనోఫాస్ 1.5 మి.లీ లీటర్ నీటికి కలిపి మూడోసారి పిచికారీ చేయాలి. వీటితో పాటు వేపనూనెను తగిన మోతాదులో కలిపి వాడటం వలన మంచి ఫలితాలు వస్తాయంటున్నారు.జీడిపప్పు అంటే ఇష్టం లేని వాళ్ళు ఉండరు. ఇందులో పచ్చి జీడిపప్పుకి ఇంకా ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది. తొలి దశలోనే పచ్చి జీడిపప్పుని ఎక్కువగా అమ్మకాలు చేస్తారు. వీటిని ఎక్కువగా నాన్‌వెజ్‌లో వేసుకుంటే మంచి రుచికరంగా ఉంటుంది. అందుకే దీనికి ప్రాధాన్యత ఎక్కువగా ఇస్తారు. కొంతమంది రైతులు వీటిని పచ్చిపప్పు దశలోనే అమ్మడానికి ప్రారంభిస్తే... మరికొందరు పిక్కలను ఏరి ఎండబెట్టి అమ్ముతారు.శ్రీకాకుళం జిల్లాలో దాదాపు 60 వేల ఎకరాల్లో జీడి సాగు జరుగుతుండగా, అందులో ఉద్దాన ప్రాంతమైన వజ్రపుకొత్తూరు, పలాస, మందస, కవిటి, కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం మండలాల్లోనే 75 వేల ఎకరాల్లో జీడి తోటలున్నాయని జిల్లా ఉద్యానవనశాఖ లెక్కలు చెప్తున్నాయి. ఎకరాకు కనిష్ఠంగా 350, గరిష్ఠంగా 400 కిలోల పిక్కల దిగుబడి ఉంటుంది. జీడి పంటపై ఆధారపడి కనీసం లక్ష కుటుంబాలు ఆధారపడి జీవిస్తాయని అంచనా.జీడి పంట చేతికి రావాలంటే నవంబర్ నుంచి మే నెల వరకు కష్టపడాలి. ఎరువులు, క్రిమి సంహారక మందులు, ప్రోనింగ్ (కొమ్మలు కత్తిరించడం), పిక్క ఏరడం వంటివి పనులు చేయాలి. వాటన్నింటికి కూలీలు అవసరమవుతారు. వీటన్నింటికి లెక్కలేస్తే ఎకరాకు రూ.38 వేలకు పైగానే పెట్టుబడి అవుతుంది. అన్ని సవ్యంగా జరిగితే ఎకరాకు మూడు నుంచి నాలుగు బస్తాల జీడిపిక్క చేతికొస్తుంది.స్వాతంత్ర్యానికి ముందు నుంచే ఉద్దానం ప్రాంతంలో జీడి పంట పండించే వాళ్లు. ఇక్కడ పండే జీడిపప్పు చాలా నాణ్యమైంది. అందుకే విదేశాల్లో మంచి డిమాండ్ ఉంటుంది. పప్పు పలుకు సైజును బట్టి నాణ్యత నిర్ణయిస్తారు. మొదటి రకం జీడిపప్పు స్థానికంగా దొరకదు. ఇలా జీడి పప్పును 16 రకాలుగా గ్రేడింగ్ చేస్తారు. మొదటిది 180 గుడ్లు రకం. కిలోకు 180 వరకు మాత్రమే జీడిపప్పు వస్తుంది. ఇది వెయ్యిరూపాయల వరకు ఉంటుంది. దీన్నే ఎక్కువగా ఎగుమతి చేస్తుంటారు. రెండో రకం కిలోకు 210 మాత్రమే తూగుతాయి. దీన్ని 210 రకం అంటారు. నాణ్యత తగ్గే కొద్ది జీడిగుడ్లు సంఖ్య పెరుగుతూ ఉంటుంది. లాస్ట్‌ది జేహెచ్ రకం. ఇందులో పలుకులు ఉండనే ఉండవు. మొత్తం చీలిపోయిన జీడిపప్పు ఉంటుంది. ఇలాంటి పప్పును ప్రసాదాల్లో ఎక్కువగా వాడుతుంటారు. ఇవి కాకుండా బద్దలుగా ఇచ్చే జీడిపప్పులో కూడా చాలా రకాలు ఉంటాయి. ఇలా మొత్తంగా 16 రకాలు ఉద్దానంలో విక్రయిస్తుంటారు.

## అన్నమయ్య జిల్లాల్లో పురాతన విగ్రహాలు

**కడప, జనవరి 24, పెన్ పవర్:** అన్నమయ్య జిల్లాలో పొలంలో పురాతన విగ్రహం బయటపడింది. తంబళ్లపల్లె మండలం కోటకొండ పంచాయతీ ఏటగడ్డపల్లె సమీపంలో ఓ రైతు బుధవారం పొలం దున్నుతున్నాడు. ఈ క్రమంలో పొలంలో మహా విష్ణువు విగ్రహం బయటకు వచ్చింది.. దానిపై ఉన్న మట్టిని తొలగించి బయటకు తీశారు. ఈ విషయం తెలియడంతో స్థానికులు భారీగా తరలివచ్చారు.. స్వామివారి విగ్రహాన్ని పూజించి దర్శించుకున్నారు. ఈ విషయం స్థానిక తహసీల్దార్, పోలీసులకు తెలియడంతో వారు ఘటనా స్థలానికి చేరుకున్నారు.. పొలంలో బయటపడిన ఆ విగ్రహాన్ని పరిశీలించారు. ఈ మహా విష్ణువు విగ్రహం దాదాపు మూడు అడుగుల ఎత్తు ఉంది.మహా విష్ణువు విగ్రహం బయటపడిన పొలాన్ని ఎవరూ దున్నకూడదని తహసీల్దార్ రైతులను ఆదేశించారు. అయితే నాలుగు రోజుల క్రితం కూడా ఆ సమీపంలోనే మరో రెండు విగ్రహాలు బయటపడ్డాయి. దీంతో ఆ పొలం ఉన్న ప్రాంతంలో పురాతన ఆలయ అవశేషాలు ఉంటాయని అనుమానిస్తున్నారు. ఈ మేరకు అధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించేందుకు పురావస్తు శాఖ అధికారులను పిలిపించనున్నారు. ఈ మేరకు అవసరమైన చర్యలు చేపడతామని తహసీల్దార్ తెలియజేశారు. పొలంలో బయటపడిన ఈ మహా విష్ణువు విగ్రహం ఏ కాలం నాటిదో పురావస్తు అధికారులు తేల్చాల్సి ఉంది. ఈ విగ్రహం బయటపడిన అంశం ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో చర్చనీయాంశంగా మారింది.మరోవైపు మండలంలోని కోటకొండలోనే నాలుగు రోజుల క్రితం రైతు పొలంలో రెండు పురాతన రాతి దేవతా విగ్రహాలు బయటపడ్డాయి. మద్దిరాళ్లపల్లెకు చెందిన రంగారావు పొలాన్ని వెంకటేష్ అనే రైతు కౌలుకు తీసుకున్నాడు. ఆయన ఆదివారం రోజు ఆ పొలాన్ని ట్రాక్టర్‌తో దున్నించగా.. వెంకటేష్ సోమవారం ఉదయం ఆ పొలం చూసేందుకు వెళ్లాడు. అక్కడ మట్టితో కప్పి రెండు రాళ్లులా కనిపించాయి. వెంటనే ఆ మట్టి తొలగించి చూడగా.. రెండు పురాతన రాతి విగ్రహాలుగా గుర్తించారు. వెంటనే ఈ విషయం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తెలిసింది.. వెంటనే అక్కడికి చేరుకుని.. ఆ రెండు రాతి విగ్రహాలను పరిశీలించి ప్రత్యేక పూజలు చేశారు. తాజాగా మరో విగ్రహం కూడా బయటపడింది.

## ఏపీ కొత్త డీజీపీ రేసులో ముగ్గురు

**విజయవాడ, జనవరి 24, పెన్ పవర్:** ఏపీ ప్రస్తుత డీజీపీగా ఉన్న సీహెచ్ ద్వారకా తిరుమలరావు ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో కొత్త పోలీస్ బాస్ ఎవరనేది ఆసక్తికరంగా మారింది. తిరుమలరావు ప్రస్తుతం డీజీపీతో పాటుగా ఆర్టీసీ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతల్లో ఉన్నారు. ఆయన పదవీ విరమణ చేసిన తర్వాత ఆర్టీసీ ఎండీ పోస్టులో కొనసాగించే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. మరి డీజీపీ ఎవరనే ప్రశ్నకు ప్రముఖంగా ముగ్గురు పేర్లు వినిపిస్తున్నాయి. వీరిలో సర్కార్ ఎవరిని ఎంపిక చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది..డీజీపీ రేసులో ప్రముఖంగా వినిపిస్తున్న పేరు హరీశ్‌కుమార్ గుప్తా.. ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డీజీగా పనిచేస్తున్న ఆయన గతంలోనూ డీజీపీగా పనిచేశారు.. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల సమయంలో.. అప్పటి డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డిని ఎన్నికల సంఘం బదిలీ చేసింది.ఆయన స్థానంలో 1992 బ్యాచ్‌కు చెందిన హరీశ్ కుమార్ గుప్తాను ఎన్నికల సంఘం డీజీపీగా నియమించింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో ఆయన ఆ పోస్టులోనే కొనసాగారు. ఆ తర్వాత కూటమి ప్రభుత్వం హరీష్‌కుమార్ గుప్తా స్థానంలో.. సీహెచ్ ద్వారకా తిరుమలరావును డీజీపీగా నియమించింది. ఇప్పుడు ద్వారకా తిరుమలరావు రిటైర్‌మెంట్ సమీపిస్తుండడంతో మళ్లీ హరీశ్‌కుమార్ గుప్తాకు చాన్స్ ఇస్తారనే వార్త పోలీస్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది.అయితే సీనియార్టీ ప్రకారం చూసుకుంటే.. 1991 బ్యాచ్‌కు చెందిన అగ్నిమాపకశాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ మొదటి స్థానంలోఉన్నారు. హరీశ్ కుమార్ గుప్తా రెండో స్థానంలో ఉన్నారు. మాదిరెడ్డి ప్రతాప్ గతంలో జగన్ హయాంలో ఆర్టీసీ ఎండీగా పని చేశారు. ఆ సమయంలోనే ఓ వివాదంతో విచారణను ఎదుర్కొన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ విచారణను నిలిపివేసింది.ఇవన్నీ పక్కన పెడితే ప్రస్తుత డీజీపీ ద్వారకా తిరుమలరావునే కొనసాగిస్తారనే టాక్ కూడా పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో వినిపిస్తోంది.. ఇప్పటికైతే ప్రభుత్వం నుంచి ఆ దిశగా ఎలాంటి ప్రతిపాదనలు కేంద్రానికి వెళ్లలేదు. ఇన్ని గాసిప్స్ మధ్య సీనియర్ ఐపీఎస్ రవి శంకర్ అయ్యన్నార్ పేరు కూడా డీజేపీ రేసులో తెరమీదకు వచ్చింది..సాధారంగా సీనియార్టీ, సుదీర్ఘ సేవలను పరిగణలోకి తీసుకొని డీజీపీని ఖరారు చేస్తారు. అన్ని సమీకరణలు పరిశీలించాక విజయనగరం జిల్లాకు చెందిన హరీశ్ కుమార్ గుప్తా వైపే చంద్రబాబు మొగ్గుచూపుతున్నారనేది బలంగా వినిపిస్తోన్న టాక్.. ప్రస్తుతం దావోస్ పర్యటనలో ఉన్న చంద్రబాబు రాష్ట్రానికి తిరిగి వచ్చిన తర్వాత డీజీపీ నియామకంపై అధికారికంగా నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

## మంత్రి పొంగులేటిపై ఎమ్మెల్యే మాధవరం మండిపాటు

**హైదరాబాద్: పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై కూకట్ పల్లి బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు నిప్పులు చెరిగారు. హౌసింగ్ బోర్డు స్థలాలను అమ్మి సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వ జీ ఓ 6 ప్రకారం ఇండ్ల వేలం లో ఇంటి పక్కన వారికే స్థలాన్ని అమ్మాలి అని ఉండగా వాటిని తుంగలో తొక్కి లక్ష 25 వేల రూపాయలకు పైగా గజం పేరిట అమ్ముతున్నారు అని తెలిపారు. మాస్టర్ ప్లాన్ ఉన్న ఉన్న విదంగా కాకుండా అమ్మకాలు జరుగుతున్నాయి అని తాము చెపుతుంటే పోలీసులను ఉపయోగించి తెల్లవారుజామున నుండి హౌస్ అరెస్ట్ చేయడం ఏమిటి అని ప్రశ్నించారు. తాను కూడా వేలం పాటలో పాల్గొనేందుకు గాను డిడి సైతం తీశానని ప్రస్తుతం పోలీసులు తనని వేలంపాటలో పాల్గొనేందుకు అనుమతించడం లేదంటూ అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో భూములను అమ్ముకోవడమే తప్ప కాపాడే పరిస్థితి లేదని అన్నారు. అధికారులు సైతం ప్రజలను మోసం చేసే విధంగా మాస్టర్ ప్లాన్కు అనుగుణంగా అమ్మకాలు చేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారి పైన కూడా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు

## న్యూరోలాజికల్ సైన్సెస్ ను అందుబాటులోకి తెచ్చిన రెనోవ

**హైదరాబాద్: పెన్ పవర్:**న్యూరో సంబంధిత సమస్యలతో బాధపడే వారికి అత్యధిక వైద్య చికిత్సలు అందించే నిమిత్తం రెనోవ ఆసుపత్రి నూతనంగా న్యూరో లాజికల్ సైన్స్ విభాగాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 12 లోని లెనోవా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సేవలను ప్రముఖ న్యూరో సర్జన్ మాజీ నిమ్స్ డైరెక్టర్ రాజారెడ్డి సంస్థ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యరంగంలో వస్తున్న నూతన విధానాలతో రోగులకు మెరుగైన చికిత్సలు అందించగలుగుతున్నట్లు చెప్పారు. రెనోవా ఆసుపత్రి న్యూరో వైద్య సేవలను అందుబాటులోకి తేవడం అభినందనీయమని అన్నారు. ప్రత్యేకమైన వైద్యుల బృందంతే ఈ విభాగాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు ఆసుపత్రి చైర్మన్ శ్రీధర్ చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా న్యూరో వైద్య చికిత్సలకు ఉపయోగించి ఆధునిక యంత్రాలను తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. కేవలం తమ ఆసుపత్రికి వచ్చే రోగులకే కాకుండా సి ఎం ఈ ప్రోగ్రామ్స్ ద్వారా న్యూరో వైద్యులకు చికిత్స పద్ధతులపై ప్రత్యేకమైన శిక్షణ తరగతులను నిర్వహించే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు.

## కెప్టెన్‌గా కాదు.. స్ఫూర్తినింపే నాయకుడిగా ఉండాలనుకుంటున్నా..: సూర్య




**హైదరాబాద్ పెన్ పవర్:** తనదైన టైమింగ్, వినూత్న షాట్లతో ప్రేక్షకులను అలరించే భారత జట్టు టీ20 కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ మనసులో మాట బయటపెట్టాడు. జట్టుకు కెప్టెన్‌గా కాకుండా.. జట్టులో స్ఫూర్తినింపే నాయకుడిగా ఉండాలనుకుంటున్నట్లు చెప్పుకొచ్చాడు. అచ్చం ఇవే మాటలు ఒకప్పుడు భారత మాజీ కెప్టెన్ ధోని అన్నారు. అతను జట్టును నడిపించే విధానం, సహచరులు స్పందించే తీరుపై ప్రశ్నలు ఎదురవ్వగా.. తాను జట్టుకు కెప్టెన్‌గా కాదని, జట్టులో లీడర్ అని బదులిచ్చారు. నాలుగేళ్ల తరువాత సూరీడు.. అవే మాటలు మరోసారి గుర్తుచేశాడు. శనివారం(జనవరి 25) చెన్నై వేదికగా భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య రెండో టీ20 జరగనుంది. ఈ మ్యాచ్ కు ముందు హాట్‌స్టార్ నిర్వహించే 'సూపర్ స్టార్స్'లో పాల్గొన్న సూర్య.. తాను జట్టుకు కెప్టెన్‌గా ఉండాలనుకోలేదని, జట్టును ఏకం చేసే.. స్ఫూర్తినిచ్చే నిజమైన నాయకుడిగా ఉండాలనుకుంటున్నట్లు చెప్పాడు."జట్టులో కెప్టెన్ పాత్రకు పరిమితం కాకూడదు అన్నది నా అభిప్రాయం. నేను నాయకుడిగా ఉండాలనుకుంటున్నాను. జట్టుగా మనం ఏదైనా సాధించాలంటే అందరం ఒకే మాట మీద ఉండాలి. కెప్టెన్‌గా నేను సహచరులకు చెప్పే చిన్న చిన్న విషయాలు ఇవే.. బేసిక్స్. మైదానంలో, మైదానం వెలుపల అనుసరించాల్సిన మంచి అలవాట్ల గురించి పదే పదే చెప్తుంటా.. ఒకసారి మైదానంలో అడుగుపెట్టాక ఆలోచనలు వద్దని చెప్తుంటా.. మారుతున్న పరిస్థితులను ఆస్వాదించమని చెప్తుంటా.." అని సూర్య వెల్లడించాడు.

**ఈడెన్ గడ్డపై భారీ విజయం**

బుధవారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఇంగ్లండ్ తో జరిగిన తొలి టీ20లో భారత్ ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత ఇంగ్లాండ్‌ను 132 పరుగులకే కట్టడిచేసిన టీమిండియా.. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని 12.5 ఓవర్లలోనే ఛేధించింది. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది.

## ముగిసిన జకోవిచ్ పోరాటం.. ఫైనల్లో జ్వెరెవ్

**హైదరాబాద్ పెన్ పవర్:** స్ట్రేలియన్ ఓపెన్ 2025లో సెర్బియన్ స్టార్ నొవాక్ జకోవిచ్ పోరాటం ముగిసింది. శుక్రవారం(జనవరి 24) జర్మన్ ప్లేయర్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌తో జరిగిన సెమీఫైనల్ పోరులో తొలి సెట్ అనంతరం సెర్బియన్ స్టార్ వాకోవర్ ఇచ్చేశాడు. గాయం కారణంగా ఆటను కొనసాగించలేక.. అభిమానులకు అభివాదం చేస్తూ కోర్టును వీడాడు.దాంతో, జర్మనీ స్టార్ జ్వెరెవ్ ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో అడుగుపెట్టాడు.




**తొలి సెట్‌లో హోరాహోరీ పోరు..**

ఇద్దరు ఛాంపియన్లు కావడంతో తొలి సెట్ హోరాహోరీగా నడిచింది. ఓ వైపు గాయం బాధ పెడుతున్నా.. జకోవిచ్ మాత్రం పట్టువదల్లేదు. సర్వీస్ బ్రేక్ అవ్వకుండా టై బ్రేక్ వరకూ తీసుకెళ్లాడు. చివరకు టై బ్రేక్‌లో జ్వెరెవ్ 7-6 (7/5) తేడాతో తొలి సెట్ గెలుచుకున్నాడు. దాదాపు గంట 21 నిమిషాల పాటు సాగిన తొలి సెట్ సాగింది.

అంతకుముందు జోకోవిచ్.. క్వార్టర్-ఫైనల్‌లో కార్లోస్ అల్కారాజ్‌ను ఓడించాడు. ఆ మ్యాచ్‌లోనే గాయం ఇబ్బంది పెట్టినా.. ప్రేక్షకుల వెకిలి చేష్టలతో శక్తినంత కూడగట్టుకొని ఆడాడు. తొలి సెట్ కోల్పోయినప్పటికీ, అనంతరం వరుసగా మూడు సెట్లు గెలిచి మ్యాచ్ సొంతం చేసుకున్నాడు.

## తిప్పేసిన జడేజా.. ఒక్కడే 12 వికెట్లు.. ఢిల్లీపై సౌరాష్ట్ర విజయం





**హైదరాబాద్ పెన్ పవర్:** జడ్డూ ఆస్ట్రేలియా పర్యటనలో వికెట్ల వేటలో వెనుకబడినప్పటికీ, స్వదేశంలో మాత్రం దుమ్మురేపాడు. రంజీ ట్రోఫీలో భాగంగా ఢిల్లీతో జరిగిన మ్యాచ్ లో సౌరాష్ట్ర తరుపున బరిలోకి దిగిన జడ్డూ 12 వికెట్లతో చెలరేగాడు. తొలి ఇన్నింగ్స్‌లో 5.. రెండో ఇన్నింగ్స్‌లో 7.. మొత్తంగా 12 వికెట్లు పడగొట్టాడు. దాంతో, సౌరాష్ట్ర 10 వికెట్ల తేడాతో అలవోకగా విజయం సాధించింది.

**పంత్ అదే తడబాటు**

రంజీల్లోనూ పంత్ ఆట మారడం లేదు. పసలేని దేశవాళీ బౌలర్లను చితక్కొడతాడనుకుంటే.. అందరి కన్నా ముందే ఔటై డగౌట్‌లో సేద తీరాడు. తొలి ఇన్నింగ్స్‌లో 1, రెండో ఇన్నింగ్స్‌లో 17 పరుగులు చేశాడు. ఢిల్లీ బ్యాటర్లలో ఆయుష్ బదోని(60, 44) ఒక్కడూ రాణించాడు. తొలి ఇన్నింగ్స్‌లో జడ్డూ 5 వికెట్లతో చెలరేగడంతో ఢిల్లీ 188 పరుగులకే కుప్పకూలింది. అనంతరం సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో 271 పరుగులు చేసి 83 పరుగుల ఆధిక్యం సాధించింది.

83 పరుగుల వెనుకంజతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఢిల్లీని జడేజా మరోసారి బెంబేలెత్తించాడు. ఈసారి ఏకంగా 7 వికెట్లు పడగొట్టడంతో.. ఢిల్లీ 94 పరుగులకే కుప్పకూలింది. సౌరాష్ట్ర ఎదుట 12 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని నిర్ధేశించింది. దానిని సౌరాష్ట్ర బ్యాటర్లు వికెట్ నష్టపోకుండా 3 ఓవర్లలోనే ఛేదించారు.



## ఆ మూడింట్లో నిజాయితీగా ఉంటే కష్టాలు దరి చేరవు

సృష్టిలో ప్రతి ప్రాణికి ఏదో ఒక కష్టం ఉంటుంది. ఇక మనుషులకు కష్టాలు అన్నీ ఇన్నీ కావు. రోగాలు రొష్టులకు ఆర్థిక కష్టాలు అదనం. అయితే దేనినైనా అధిగమించే మానసిక సంసిద్ధత చాలా ముఖ్యం. అలాంటి సంసిద్ధతతో చాలా కష్టాలను అధిగమించింది సమంత రూత్ ప్రభు. ఓవైపు మయోసైటిస్‌తో ఇబ్బంది పడుతూనే, విడాకులతో వ్యక్తిగతంగా మానసిక ఇబ్బందిని ఎదుర్కొంది. ఒకేసారి ఇవన్నీ గోరుచుట్టుపై రోకటిపోటులా మారాయి.అయితే ఎలాంటి కష్టాన్ని అయినా అధిగమించడానికి సమంత తాను పాటించే మంత్రం ఏమిటన్నది తాజా చాటింగ్ సెషన లో వెల్లడించింది. "ఇది చాలా సులువుగా ఉంటుంది కానీ శక్తివంతమైనది.. రిజల్ట్ ఇస్తుంద%--%ని సమంత చెబుతోంది. 'కృతజ్ఞత -ఆనందం' అనే శీర్షికతో సమంత ఇన్‌స్టాలో ఇలా రాసింది.గడిచిన రెండేళ్లుగా ఈ చిన్న ఆచారాన్ని పాటిస్తున్నాను. దీనితో కష్ట కాలంలో కొన్నింటిని అధిగమించగలిగాను. ఇది సింపుల్ గా ఉన్నా కానీ శక్తివంతమైనది. అభిమానులను కృతజ్ఞతతో కూడుకున్న మూడు విషయాలను రాయమని సూచించింది. రాత మీకు సహజంగా వస్తే .. మూడు విషయాలు రాయండి. అవి పెద్దగా ఉండనవసరం లేదు.. నిజాయితీగా ఉండాలి. కానీ రాయడం కష్టంగా లేదా బలవంతంగా అనిపించినా అలా కూడా పర్వాలేదు. నమ్మకంగా ఉండే వారితో మనసులో విషయాలను షేర్ చేసుకోవడానికి ప్రయత్నించండి. కొన్నిసార్లు మీ హృదయంలో సైలెంట్ గా థాంక్స్ అని చెప్పుకోండి.

ఈ సూచన చాలా సులువుగా చిన్నదిగా అనిపించవచ్చు కానీ, మీ దృక్పథాన్ని అమాంతం మార్చేస్తుందని సమంత తెలిపింది. మీరు ప్రతిదాన్ని చూసే విధానాన్ని మార్చే శక్తిని కలిగి ఉంటుంది. దీన్ని ఒకసారి ప్రయత్నించండి. ఇది నాకు గేమ్ ఛేంజర్‌గా మారింది.. అని నోట్ ని ముగించింది. ఈ రోజు మీరు దేనికి కృతజ్ఞతతో ఉన్నారో నాతో షేర్ చేసుకోండి.. అని కూడా వ్యాఖ్యానించింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. సమంత సిటాడెల్ హనీ బన్నీతో నిరూపించిన తర్వాత, ప్రస్తుతం %-%మా ఇంటి బంగారం%-% చిత్రీకరణపై పని చేస్తోంది. ఈ సినిమాతో నిర్మాతగాను నిరూపించుకోవాలని తపిస్తోంది.

## నల్లగా ఉన్నారు.. మీరు హీరోయిన్లా?





ఇండస్ట్రీ అంటే అవమనాలు తప్పనిసరి. బ్యాక్ గ్రౌండ్ లేకుండా పరిశ్రమకి వచ్చే వారు అన్ని భరించాల్సిందే. అలా భరిస్తేనే పరిశ్రమలో నిలబడేది... నిలదొక్కుకునేది. నేడు సినిమా ఇండస్ట్రీని శాషిస్తోన్న లెంజెండ్స్ అంతా ఎదిగే క్రమంలో ఎన్నో అవమానాలు పడ్డవారు. అమితాబచ్చన్ బిగ్ బీ అయ్యారంటే దాని వెనుక ఎన్నో అవమానాలు ఉన్నాయి. నీ ఫేస్ సినిమాలకు పనికొస్తుందా? అని అవమానించిన వారెంతో మంది. ఇక చిరంజీవి మెగాస్టార్ అయ్యారంటే? దాని వెనుక ఎన్నో అవమనా లున్నాయి. అలా అన్నింటిని తట్టుకుని నిలబ డ్డారు కాబట్టే బిగ్ బీ..మెగాస్టార్లు కాగాలిగారు. ఆ ఇద్దరి లెజెండ్స్ స్ఫూర్తిగా తీసుకుని ఎంతో మంది అగ్ర హీరోలగా ఎదిగారు. హీరోయిన్లకు వాళ్ల ఫరిదిలో ఇలాంటి అవమా నాలు తప్పవు. తాజాగా ఓ ముగ్గురు హీరోయిన్లు దేవుడు ఇచ్చిన శరీర రం గు కారణంగా ఎలాంటి అవమానాలు ఎదుర్కొ న్నారో రివీల్ చేసారు. ఐశ్వర్యరాజేశ్ ని నల్లగా ఉన్నావ్..సినిమాలకు పనికిరావ్ అన్నారుట. నల్లగా ఉంది అన్న ఒక్క కారణంతో కనీసం కన్సిడర్ కూడా చేసేవారుట కాదుట.ఆ సమయంలో ఆమె చాలా బాధపడినట్లు తెలిపింది. 'కానీ ఆ మాటలు నాఆత్మ విశ్వాసాన్ని దెబ్బ తీయలేదు. నన్ను నేను నిరూపించుకోవాలని ఇంకా బలంగా ముందుకు కదిలా. తోడుగా ఎవరూ లేకపోయినా ప్రతిభనే నమ్ముకుని ముందుకెళ్లా. అలా నా కల నేరవేర్చుకున్నా' అన్నారు. అలాగే మరాఠీ బ్యూటీ మృణాల్ ఠాకూర్ కూడా రంగు సమస్య ఎదుర్కొంది. మనకంటూ ఓ లక్ష్యం ఉన్నప్పుడు దాన్ని చేరుకునే దారిలో ఎదురయ్యే ఆటంటకాలకు భయపడకూడదు. వెండి తెరపై నన్ను నేను చూసుకోవాలన్నది నా కల. దాని కోసం టీవీ సీరియళ్లు నటిస్తూనే సినిమా ఆడిషన్స్ కి వె ళ్లేదాన్ని. మేం ఫ్రెష్ ఫేస్ కోసం వెతుకుతున్నాం...నువ్వు వచ్చావ్ ఏంటి అనేవారు. ఎంతో అవమానంగా మాట్లాడేవారు. సీరియల్ నటులు సినిమాలకు సరిపోరని తీసిపారేసేవారు. హీరోయిన్ గా అస్సలు పనికిరావ్ అనే వారు. అయినా నా ఆశయాన్ని ఏ రోజు మర్చిపోలేదు. అందువల్లే ఈరోజు ఇవన్నీ చెప్పగల్గుతున్నా అని అంది. ఇక తెలుగమ్మాయి శోభిత ధూళిపాల కూడా ఇలా అవమానాలు భరించిందే.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com